ప్రో॥ యెనుముల చిరంజీవి
8985919087
8096949006
9133886993
YVR ఫామ్స్ నాటుకోళ్ళు & కౌజు పిట్టలు
హోల్‌సేల్ వ్యాపారం
అసిల్ నాటుకోడి పిల్లలు, కడక్‌నాథ్ గిన్నెకోడి, కౌజు పిట్టలు, టర్కీ పిల్లలు అమ్మబడును.
యూనియన్ బ్యాంక్ ఎదురు, పొన్నపల్లి, చెరుకుపల్లి (మం), బాపట్ల జిల్లా.
కె.వి.పి. కాలనీ ఎదురు, లాల్‌పురం రోడ్, చుట్టుగుంట, గుంటూరు.
పవర్ గ్రిడ్ ప్రక్కన, మటన్ షాపుల దగ్గర, నున్న, విజయవాడ.
ఆర్డరుపై డోర్ డెలివరి సౌకర్యం కలదు.

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం విలేఖరులు కావలెను లక్ష్యం TV NEWS
లక్ష్యం దిన పత్రిక 13 వసంతాలు పూర్తిచేసుకొని14 వ వసంతంలో అడుగిడిన నేపధ్యంలో " తెలుగు రాష్ట్రాల్లో అపార అభిమానం పొంది ఎందరో పాఠకుల మానస పుత్రికగా వెలుగొందుతున్న లక్ష్యం తెలుగ దిన పత్రికకు"
తెలుగు రాష్ట్రాల్లో జిల్లా వారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
లక్ష్యం మాస పత్రికకు & లక్ష్యం టీవి కి జిల్లాలవారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
జనరల్ మేజర్, లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్: 7093410700

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:244 మంగళవారం 28-10-2025 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# తీరప్రాంత ప్రజల్ని
# పునరావాస కేంద్రాలకు తరలించండి



- ప్రతీ కేంద్రానికి ఇన్‌ఛార్జ్... నాణ్యమైన ఆహారం, మెడికల్ క్యాంపులు
- తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు
- వాలంటరీగా వచ్చేవారితో సహాయక చర్యలు చేపట్టండి
- జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు నిర్దేశం

**అమరావతి, అక్టోబర్ 27: 999**

మొంథా తుఫాన్ ముప్పు ఉన్న తీరప్రాంత ప్రజలను తక్షణం పునరావాస కేంద్రాలకు తరలించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం నుంచి తుఫాను ప్రభావం తీవ్రంగా ఉండటంతో ప్రజలను అప్రమత్తం చేయాలని చెప్పారు. పునరావాస కేంద్రాల్లో నాణ్యమైన ఆహారాన్ని అందించడంతో పాటు, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. పునరావాస కేంద్రాలకు ప్రత్యేకంగా ఇన్‌ఛార్జ్‌లను నియమించాలని ఆదేశించారు. సోమవారం ఉదయం సచివాలయంలోని ఆర్టీజీఎస్ నుంచి మొంథా తుఫాన్‌పై అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి, మధ్యాహ్నం నుంచి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులతో టెలికాన్ఫరెన్స్ చేపట్టారు. తాగునీటి సమస్య తలెత్తకుండా, ఎక్కడా కలుషితం కాకుండా చూసుకోవాలని చెప్పిన సీఎం అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. తుఫాను ప్రభావిత జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించాలని స్పష్టం చేశారు. ఎక్కడా ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించకుండా అధికారులు బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు నిర్దేశించారు. జిల్లాల్లో తుఫాను రక్షణ చర్యలను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లదేనని, వాలంటరీగా వచ్చేవారిని తుఫాన్ సహాయక కార్యక్రమాలకు వినియోగించుకోవాలని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగమంతా నిబద్ధతతో పనిచేసి మొంథా తుఫాన్‌ను సమర్ధవంతంగా ఎదుర్కోవాలని అన్నారు.

**కొండచరియలు జారిపడకుండా జాగ్రత్తలు**

మానవ ప్రయత్నంలో ఎటువంటి అలసత్వం కనిపించకూడదని చెప్పిన ముఖ్యమంత్రి... వివిధ జిల్లాల కలెక్టర్లతో అక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. నెల్లూరు జిల్లాలో ఆదివారం రాత్రి నుంచి వర్షాలు కురుస్తున్నాయని... అన్ని రక్షణ చర్యలు తీసుకున్నామని ఆ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సీఎంకు వివరించారు. ఆర్టీజీఎస్ నుంచి సమాచారం ఎప్పటికప్పుడు అందుతుందని... ఎక్కడా చెరువులు, కాలువ గట్లు తెగకుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. భారీ వర్షాలతో నీరు ఎక్కడా నిలిచిపోకుండా డ్రైనేజీ వ్యవస్థను పర్యవేక్షించాలన్నారు. తుఫాను సమయంలో ప్రజలు ఎవరూ బయటకు రాకుండా చూసుకోవాలని చెప్పారు. విజయవాడ, మంగళగిరి, విశాఖ వంటి కొండ ప్రాంతాల్లో కొండచరియలు జారిపడి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. మొంథా తుఫాన్ కార్యాచరణ భవిష్యత్‌లో వచ్చే తుఫాన్లను ఎదుర్కొనేందుకు ఒక మోడల్ కావాలని చెప్పారు.

## డిజిటల్ అరెస్ట్ మోసాలపై
# సుప్రీంకోర్టు సీరియస్



**ఢిల్లీ, నుంచి :**

దేశవ్యాప్తంగా పెరుగుతున్న 'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మోసాల్లో డిజిటల్ కేటుగాళ్లు.. తమను తాము పోలీసు, CBI, ED అధికారులుగా ప్రదర్శించుకుని, తప్పుడు కోర్టు ఆదేశాలు చూపించి అమాయకుల నుంచి డబ్బు దోచేస్తున్నారు. ఈ సైబర్ క్రైమ్‌లు 'సిస్టమ్‌లో ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి' అని సుప్రీంకోర్టు తీవ్రంగా హెచ్చరించింది. సుమోటోగా కేసును విచారణకు తీసుకున్న జస్టిస్ సూర్య కాంత్, జయమల్య బాగ్చీలతో కూడిన బెంచ్, అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది.

## గౌతమ్ రెడ్డి దంపతులను
# ఆశీర్వదించిన సీఎం చంద్రబాబు



**వెల్దుర్తి : అక్టోబర్ 27 ( లక్ష్యం న్యూస్ )**

మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పెద్ద కుమారుడు గౌతమ్ రెడ్డి, కోడలు తేజస్విని రెడ్డిలను ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీర్వదించారు. సోమవారం వెల్దుర్తి టీటీడీ కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న సువిశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివాహ రిసెప్షన్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, నవ దంపతులకు పుష్పగుచ్చాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అశేషంగా తరలివచ్చిన శ్రేణుల జన సంద్రోహానికి అభివాదం చేసిన చంద్రబాబు, ఎమ్మెల్యే జూలకంటి దంపతులకు ఆశీసులు అందజేశారు.

# ఆసుపత్రులకు
## 787 మంది గర్భిణిల తరలింపు
-పునరావాస కేంద్రంలో వైద్య శిబిరాలు
- మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



**అమరావతి, అక్టోబర్ 27: (లక్ష్యం న్యూస్)**

'మొంథా' తుపాన్ ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యల్లో భాగంగా ప్రసవ తేదీకి వారం రోజుల వ్యవధి కలిగిన సుమారు 787 మంది గర్భిణిలను సమీప ఆసుపత్రులకు తరలించినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఎ.ఎన్.ఎం.ల నుంచి సేకరించిన సమాచారం ప్రకారం.. ప్రసవ సమయానికి దగ్గర్లో ఉన్న గర్భిణిలను సామాజిక, ప్రాంతీయ, జిల్లా ఆసుపత్రులకు స్థానిక అధికారులు పంపిస్తున్నారని చెప్పారు. హైరిస్కులో ఉన్న గర్భిణిల విషయంలో వైద్యులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. కృష్ణా జిల్లాలో 240, ఏలూరు జిల్లాలో 171, కోనసీమ జిల్లాలో 150, తూర్పు గోదావరి జిల్లాలో 142 మంది గర్భిణిలను ఇప్పటివరకు తరలించినట్లు తెలిపారు.అలాగే ఇతర జిల్లాల్లో కూడా ఇదేవిధంగా గర్భిణిలను తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తుపాన్ ప్రభావిత 17 జిల్లాల్లో ఈ చర్యలు కొనసాగుతున్నాయని సోమవారం సాయంత్రం విడుదల చేసిన ప్రకటనలో మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.పీహెచ్ సి వైద్యుల నేతృత్వంలో వైద్య శిబిరాలులి తుపాన్ ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని 17 జిల్లాల్లో ప్రభుత్వం ఏర్పాటుచేసిన షెల్టర్ల (పునరావాస కేంద్రాలు)లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతి వైద్య శిబిరంలో ఓ పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్, ఎ.ఎన్.ఎం., ఆశా వర్కర్ ను నియమించినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు 551 షెల్టర్లను ప్రభుత్వం ఏర్పాటుచేసిందని చెప్పారు. ఉప ఆరోగ్య కేంద్రాల్లో సీహెచ్ ఓ లు అందుబాటులో ఉన్నారని తెలిపారు. లినిశితంగా హాజరు పరిశీలనతుపాన్ సహాయక విధుల్లో పాల్గొనే వారి హాజరును నిశితంగా పరిశీలిస్తున్నట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ స్పష్టంచేశారు. జిల్లాలకు పంపిన ప్రామాణిక విధి విధానాలు (స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్స్)కు అనుగుణంగా అధికారులు, వైద్యులు, సిబ్బంది వ్యవహరించాలని స్పష్టంచేశారు. సోమవారం సాయంత్రం అన్ని ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, జిల్లా అధికారులతో... కార్యదర్శితోపాటు ఇంఛార్జి ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ నీలకంఠారెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# తుఫాన్ వార్తలపై సోషల్ మీడియా,
## డిజిటల్ మీడియా సంయమనం పాటించాలి

- థంబ్ నెయిల్లతో ప్రజలను తప్పుదారి పట్టించొద్దు
- సంచలన హెడ్డింగ్‌లతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దు
- తుఫాన్ సహాయక చర్యలకు ప్రభుత్వ యంత్రాంగం పూర్తి సన్నద్ధంగా ఉంది
- విపత్కర సమయంలో తప్పుడు ప్రచారాలకు, గందరగోళానికి ఆస్కారం ఇవ్వొద్దు
- మొంథా తుఫాను నేపథ్యంలో హోం మంత్రి వంగలపూడి అనిత



**అమరావతి, అక్టోబర్ 27: (లక్ష్యం న్యూస్)**

మొంథా తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఇలాంటి సమయంలో సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలకు ఆస్కారం ఇవ్వొద్దని హోం మంత్రి ఒక ప్రకటనలో కోరారు. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తున్నాయని ఆమె తెలిపారు. రాష్ట్రంపై తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ హెచ్చరిక వచ్చినప్పట్నుంచి సీఎం ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా అలెర్ట్ అయిందని... గత మూడు రోజుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోందని మంత్రి అనిత వివరించారు. సీఎం చంద్రబాబుతో పాటు ఐటీ మంత్రి నారా లోకేష్, తాను ఆర్టీజీ సెంటర్ నుంచి సమీక్షలు నిర్వహించి అన్ని విభాగాలను అలెర్ట్ చేశామని... యంత్రాంగాన్ని సిద్దం చేశామని అనిత చెప్పారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు సహా వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులందరూ సమన్వయంతో పని చేయడానికి అవసరమైన ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేసిందని...జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించడంతో పాటు... తుఫాను సహాయక చర్యలకు అవసరమైన నిధులను విడుదల చేశారని వివరించారు. అలాగే కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం... మీడియా ద్వారా, సోషల్ మీడియా ద్వారా కూడా ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం చేరవేస్తోందని ఆ ప్రకటనలో హోం మంత్రి పేర్కొన్నారు.

సోషల్ మీడియా, డిజిటల్ మీడియా సంయమనం పాటించాఇలాంటి సమయంలో ప్రజలకు వేగంగా సమాచారాన్ని చేరవేసే సోషల్ మీడియా, డిజిటల్ మీడియా సంస్థలు తుఫాను వార్తల కవరేజ్ విషయంలో సంయమనం పాటించాల్సిన అవసరం ఉందని అనిత అభిప్రాయపడ్డారు. అయితే ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో కొన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ఫ్లాట్ ఫార్మ్‌లపై తుఫాను గురించి తప్పుడు ప్రచారాలు చేస్తున్నట్లు ప్రభుత్వ పరిశీలనలో తేలిందని ఆమె చెప్పారు. ఈ క్రమంలో కొన్ని యూ ట్యూబ్ చానళ్లు, డిజిటిల్ మీడియా సంస్థలు పెట్టే థంబ్ నెయిల్స్ ప్రజలను భయపెట్టేలా ఉంటున్నాయని అన్నారు. సోషల్ మీడియా, డిజిటల్ మీడియాలో పెడుతోన్న కొన్ని థంబ్ నెయిల్స్ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా ఉన్నాయని... ఈ మేరకు ఆర్టీజీ సెంటర్ నుంచి తమకు సమాచారం వచ్చిందని అనిత తెలిపారు. సంచలనాల కోసం పెట్టే తప్పుడు హెడ్డింగ్ లు, థంబ్ నెయిల్స్ కారణంగా ప్రజల్లో తీవ్ర గందరగోళం నెలకొనే అవకాశం ఉందని ఆమె చెప్పారు. ఇది ప్రజల్లో అలజడికి కారణం అవుతుందని... ఈ నేపథ్యంలో తుఫాను విషయంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా కాకుండా.. వాస్తవాలకు అద్దం పట్టే విధంగా వార్తల కవరేజ్ చేయాలని ప్రభుత్వం సోషల్ మీడియా, డిజిటల్ మీడియా సంస్థలను అనిత కోరారు. సంచలనాల కోసం, వ్యూస్ కోసం ప్రజలను భయపెట్టేలా వ్యవహరించడం చట్ట విరుద్ధమన్నారు. అభూత కల్పనలు, అవాస్తవాలు, తప్పుదారి పట్టించేలా తుఫానుకు సంబంధించిన సమాచారం ప్రజల్లోకి వెళితే ఆ ప్రభావం ముంపు ప్రాంతాల ప్రజలు, వారి కుటుంబ సభ్యులుపై తీవ్రంగా ఉంటుందని...దీన్ని నివారించాల్సిన అవసరం ఉందన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని వాస్తవాలకు అద్దం పట్టేలా తుఫాను వార్తల కవరేజ్ ఉండాలని ప్రభుత్వం ఆయా సంస్థలను హోం మంత్రి కోరారు. ప్రజలకు సమాచారం చేరవేడంలో అత్యంత కీలకమైన పత్రికలు, టీవీ ఛానెళ్లతో పాటు.... సోషల్ మీడియా, డిజిటల్ మీడియా మరింత జాగ్రత్తగా, బాధ్యతగా వార్తలు ప్రజలకు చేరవేయాలని హోం మంత్రి అనిత తెలిపారు.

# మొంథా తుఫాన్ ఎదుర్కోవటానికి
## ప్రభుత్వం సిద్ధం : మంత్రి కొలుసు పార్థసారథి




**బాపట్ల అక్టోబర్27(లక్ష్యం న్యూస్)**

మొంథా తుఫాన్ నేపథ్యంలో ఎలాంటి వపరిస్థితుల నైనా ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ ఛార్జి మంత్రి కొలుసు పార్ధసారథి అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా ఇన్ ఛార్జ మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ తుఫాను వల్ల ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. గత రెండు రోజుల నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తుఫాను పరిస్థితులను ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగా నికి ఆదేశాలు ఇచ్చారని ఆయన చెప్పారు. తుఫాను కాకినాడకు 580 కిలోమీటర్ల దూరంలో విశాఖపట్నానికి 590 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని ఆయన చెప్పారు. తుఫాను తీవ్రత కోనసీమ ప్రాంతంలో ఎక్కువగా ఉంటుందని ఆ ప్రాంతంలో తీరం దాటుతుందనేవాతావరణం శాఖ అంచనాలు ఉన్నాయని ఆయన చెప్పారు. తుఫాన్ వల్ల ప్రజలు ఇబ్బంది గురికాకుండా సహాయ చర్యలు చేపడానికి ప్రభుత్వం 19 కోట్ల రూపాయలు నిధులను ఇప్పటికే మంజూరు చేయడం జరిగిందని అని చెప్పారు. అవసరమైతే మరిన్ని నిధులను మంజూరు తినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. తుఫాను పరిస్థితులను ఎదుర్కోవడానికి ఎన్. డి.ఆర్.ఎఫ్ బలగాలను,క్విక్ రెస్పాన్స్ బృందాలను ప్రభుత్వం ఇప్పటికే తీరప్రాంత మండలాల కు పంపించడం జరిగిందని ఆయన చెప్పారు. ముంపునకు గురయ్యే ప్రాంతాలలో సహాయ చర్యలు చేపడానికి అవసరమై న పరికరాలను సిద్ధం చేయడం జరిగిందని ఆయన చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన నిత్యవసర సరుకులు సిద్ధం చేయడం జరిగిందని ఆయన చెప్పారు. తుఫాన్ వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా డీజిల్ ఆయిల్, పెట్రోల్ నిల్వలు ఏర్పాటు చేయవలసిందిగా యాజమాన్యానికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు. వర్షాల వల్ల విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పాఠశాల లకు విద్యాసంస్థలకు మూడు రోజులు సెలవు దినాలుగా ప్రభుత్వం ప్రకటించింద ని ఆయన చెప్పారు. గ్రామాల్లో ప్రజలకు ప్రతి మూడు గంటలకు ఒకసారి వాతావరణ పరిస్థితులను తెలియజేయాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో తుఫాను ఎదుర్కోవ డానికి ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. తుఫాను ప్రభావం వల్ల జిల్లాలో రేపటినుండి విస్తారంగా వర్షాలు కురుస్తాయని అలాగే తీరం వెంబడి 100 నుంచి 120 కిలోమీటర్ల మేర ఈదురుగాలులు వీస్తాయని ప్రజలంద రూ సురక్షిత ప్రాంతాల కు వెళ్లాలని ఆయన కోరారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించ డానికి 470 పునరావాస కేంద్రాల ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ పాత్రికేయుల సమావేశంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, తుఫాను పర్యవేక్షణ ప్రత్యేక అధికారి వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సంపాదకీయం

## వాయుగండాలు

ప్రపంచంలోనే అతి పెద్ద తీరప్రాంతం బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉంది. సుమారు 50 కోట్ల మంది ఈ తీర ప్రాంతంలో నివసిస్తున్నారు.అలాగే ప్రపంచ చరిత్రలో అత్యంత ఘోరమైన తుపానుల్ని ఎదుర్కొంటోంది కూడా ఈ తూర్పు తీర ప్రాంతమే.వాతావరణ వివరాలను అందించే వెబ్ సైట్ వెదర్ అండర్ గ్రౌండ్‌లో ఈ తీరానికి సంబంధించి కొన్ని ఆసక్తికర వివరాలున్నాయి. ప్రపంచ చరిత్రలో అత్యంత ఘోరమైన 35 తుపానుల్లో 27 పెను తుపాన్లు ఈ తీరంలోనే సంభవించాయి.బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.ఘోరమైన తుపానులన్నీ బంగాళాఖాతంలోనే సంభవిస్తుంటాయని చెబుతారు వాతావరణ పరిశోధకులు. ఇక్కడ లోతు తక్కువగా ఉంటూ ఒక వైపుకు తీర ప్రాంతం వంగినట్లు ఉండి పల్లంగా ఉంటుంది.సాధారణంగా తుపాను సమయంలో వీచే బలమైన గాలులు నీటిని బలంగా ఒడ్డువైపుకు తోస్తాయి. ఫలితంగా అలల వేగం ఒక్కసారిగా పెరిగి నేరుగా తుపాను తీరాన్ని తాకుతుంది.బంగాళాఖాతం ఉపరితలంలో ఉష్ణోగ్రతలు ఎప్పుడూ అధికంగా ఉండటం కూడా ఈ పరిస్థితికి ఒక కారణం. ఫలితంగా తీవ్ర తుపానులు సంభవిస్తుంటాయి.''అక్కడ ఉష్ణోగ్రతల స్థాయి చాలా ఎక్కువ" అని భారత వాతావరణ పరిశోధన విభాగ అధిపతి డి.మహాపాత్ర వ్యాఖ్యానించారుప్రపంచవ్యాప్తంగా ఈ తరహా పెను తుపానులు సంభవించే మరికొన్ని తీర ప్రాంతాలు కూడా ఉన్నాయి. అందుకు ఉదాహరణ లూసియానాలోని గల్ఫ్ తీర ప్రాంతం.''కానీ బంగాళాఖాతపు ఉత్తర తీర ప్రాంతంలో తుపానులు ఒక్కసారిగా విరుచుకుపడి పెను నష్టానికి కారణమవుతాయి. భూమిమీద ఇంకెక్కడా ఇంత దారుణమైన పరిస్థితులు తలెత్తవు" అని హెన్సన్ అన్నారు.తూర్పు తీర ప్రాంతంలో జనసాంద్రత అధికంగా ఉండటం కూడా తీవ్ర నష్టానికి కారణమవుతోంది. ఇక ప్రపంచవ్యాప్తంగా ప్రతి నలుగురిలో ఒకరు తీర ప్రాంతాల్లోనే ఉంటున్నారు.తుపానుల వల్ల అనేక విపత్తులు ఎదురవుతాయి. బలమైన గాలుల కారణంగా భౌతిక నష్టం ఎక్కువగా ఉంటుంది. అలాగే సముద్రంలో అలల పోటు తీవ్రంగా ఉంటుంది ఈ రెండింటితో పాటు భారీ వర్షాలు జన జీవనాన్ని అస్తవ్యస్థం చేస్తాయి.సాధారణంగా బంగాళాఖాతంలోనూ, అరేబియా సముద్రంలో తరచూ తుపానులు వచ్చినా ప్రతి పదేళ్లకు ఒకసారి మాత్రమే ఈ స్థాయి తుపానులు విరుచుకుపడుతుంటాయి. మన భారతదేశ భౌగోళిక స్వరూప దృష్ట్యా మనం ఈ తూఫాన్లను చూస్తూ ఉంటాం. సాధారణంగా ఇవి భూమధ్య రేఖకు 500 కిమీ నుండి 25000 కిమీ ల మధ్య మాత్రమే ఏర్పడతాయి. అందుకే వీటిని మనం ఉష్ణ మండల తూఫాను గా సంబోధిస్తాము.తూఫాను అన్నది సముద్ర జలాల పై ఏర్పడే అల్ప పీడన ప్రాంతమే. కానీ ఇక్కడ కేంద్రం చుట్టూ ఉన్న ఎన్విరాన్మెంట్ కన్నా వెచ్చగా ఉండి అపసవ్య గడియార దిశలో తిరుగుతూ ఉంటుంది. ఇక్కడ నేను అతి తక్కువ శాస్త్రీయ పదాలు ఉపయోగించి అందరికీ అర్థం అయ్యేలా రాయడానికి ప్రయత్నిస్తాను.తూఫాను ఏర్పడడానికి ముందు కచ్చితంగా ఈ క్రింద తెలపడిన అంశాలు ఉండి తీరాలి.ముందుగా సముద్ర ఉపరితల జల ఉష్ణోగ్రత కచ్చితంగా 26.5 డిగ్రీ సెంటిగ్రేడ్ కన్నా ఎక్కువ ఉండాలి.సముద్ర వాతావరణం గా ఉండాలివాతావరణ మధ్య పొరలలో ఎక్కువ ఆర్ద్రత లభించాలి.కరియోలిస్ ఫోర్స్ (ఇది తూఫాను అపసవ్య గడియార దిశలో తిరిగేందుకు)ఒక దృఢమైన వాతావరణ అలజడి (అల్ప పీడన ప్రాంతం)ఎప్పుడైతే పైన తెలుపబడిన అంశాలు వాతావరణం లో లభ్యమవుతాయో అప్పుడు ఒక అల్ప పీడనం తూఫాను గా రూపాంతరం చెందడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి.ముందుగా వెచ్చని తేమతో కూడిన సముద్ర ఉపరితల గాలులు వాతావరణ పై పొరలలోకి వెళ్ళేటప్పుడు తక్కువ సాంద్రత కలిగిన గాలిని క్రింది వాతావరణ పొరల్లో వదిలేస్థాయి. కాబట్టి అక్కడ అల్ప పీడన ప్రాంతం ఏర్పడుతుంది.ఎప్పుడయతే ఈ అల్ప పీడన ప్రాంతం ఏర్పడిందో, దానికి చుట్టూ ఉన్న గాలి ఆ ప్రాంతం లోకి వచ్చి అది కూడా తేమను సంగ్రహించి పై పొరలలో కి వెళ్తుంది. ఈ ప్రక్రియ అలా జరుగుతూ ఉంటుందిఎప్పుడైతే ఈ వెచ్చనైన తేమతో కూడిన గాలి పై పొరలలో చల్లర్చబడినదో, వెంటనే మేఘాలు ఏర్పడుతాయి. ఆ పై సముద్ర ఉష్ణ శక్తి మరియు ఉష్ణ ఎవాపోరేషన్ దోహదపడి, కారియోలిస్ ఫోర్స్ కారణంగా ఈ మేఘాలు అప గడియార దిశలో తిరగడం ప్రారంభిస్తాయి.ఈ మేఘాలు, వాతావరణ అనుకూల స్థితుల దృష్ట్యా మరింత వేగం గా తిరుగుతాయి. ఇలా తిరగడం వలన ఉపరితల గాలుల తీవ్రత అధికంగా ఉంటాయి. ఈ ఉపరితల గాలులు (10ఎ ఎత్తు వద్ద) ఎప్పుడైతే 34 నాట్స్ (1 నాట్ = 0.514 ఎ/బ) చేరతాయో అప్పుడు ఆ వాతావరణ స్థితిని తూఫాను గా ప్రకటిస్తారు.ఈ గాలుల తీవ్రత నిర్దిష్ట పరిమితి దాటిన తర్వాత వాటి యొక్క స్థాయిని వాతావరణ శాఖ వారు వేరు వేరు స్టేజ్ లుగా ప్రకటిస్తారు.ఉష్ణ మండల తూఫాను (34 నుండి 47 నాట్స్ వరకు)తీవ్ర తుఫాను (48 నుండి 63 నాట్స్ వరకు)అతి తీవ్ర తుఫాను (64 నుండి 89 నాట్స్ వరకు)అత్యంత తీవ్ర తుఫాను (90 నుండి 119 నాట్స్ వరకు)మహా తూఫాను (120 నాట్స్ నుండి)ఈ తుఫాను ఎప్పుడైతే భూ భాగం పై కి వస్తుందో (ఈ పక్రియ ను తీరం దాటడం గా అభివర్ణిస్తారు) అప్పుడు ఈ భీకర ఉపరితల గాలులు మరియు అతి భారీ వర్షాల వల్ల తీవ్ర నష్టం కలిగిస్తుంది. అయితే తీరం దాటిన తరువాత నీటి లభ్యత లేక ఇవి క్రమేపీ వాటి తీవ్రతను కోల్పోతూ చివరకు నశిస్తాయి.1970 నవంబర్లో వచ్చిన సైక్లోన్ భోలా ప్రపంచ చరిత్రలోనే అత్యంత ఘోరమైన తుపానుల్లో ఒకటి. బంగాళాఖాతంలో సంభవించిన ఈ తుపాను కారణంగా సుమారు 50 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ తుపాను సమయంలో తీర ప్రాంతంలో అలలు సుమారు 34 అడుగుల ఎత్తున ఎగసిపడ్డాయి.గడిచిన కొన్ని దశాబ్దాలుగా బంగాళాఖాతంలో సంభవించే తుపానుల తీవ్రత పెరుగుతూ వస్తోంది.2008 మే నెలలో బర్మా తీరంలో సంభవించిన 'నర్గిస్' తుపాను కారణంగా సుమారు లక్షా 40 వేల మంది ప్రాణాలు కోల్పోగా, 20 లక్షల మంది నిరాశ్రయులయ్యారు.చివరిసారిగా 1999లో సూపర్ సైక్లోన్ భారత్‌లో ఒడిశా రాష్ట్రాన్ని తాకింది. ఆ తుపాను ధాటికి సుమారు 10 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. ఎటు చూసినా కుళ్లిన శవాలు, శ్మశానాల్లో ఆకాశాన్ని అంటుతున్న పొగ.. అప్పట్లో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రయాణించిన నాకు కనిపించిన దృశ్యాలవి. నాటి భయానక పరిస్థితి ఇప్పటికి నాకు గుర్తుంది. ఓ సూపర్ సైక్లోన్ ధాటికి పరిస్థితులు ఎంత దారుణంగా తయారవుతాయో మొదటిసారిగా అప్పుడే తెలిసింది.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న - శ్రీ కె.కె రాజు.



**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 27::**
విశాఖపట్నం జిల్లా పశ్చిమనియోజకవర్గం, కోరమండల్ గేట్ ఎదురుగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విశాఖపట్నం జిల్లా యువజన శ్రామిక రైతు ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే,పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ళ విజయప్రసాద్ లి సారధ్యంలో జరిగింది.ఈకార్యక్రమంలో ముఖ్య అతిధులుగా రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు పి. గౌతంరెడ్డి , విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని కార్మికులు,ప్రజలు వద్ద నుండి సంతకాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో యువజన శ్రామిక రైతు ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జోనల్, జిల్లా అధ్యక్షులు పి.వి.సురేష్,రాయపురెడ్డి అనిల్,కార్పొరేటర్ బల్లా లక్ష్మణరావు,పార్టీ జోనల్ అధ్యక్షులు అంబటి శైలేష్,యం.సునీల్ కుమార్,వార్డు అధ్యక్షులు అంగ వర్మ,పిలక రాము,బీశెట్టి గణేష్,వై.రాజు,రేవల సత్యనారాయణ,సీనియర్ నాయకులు,యువజన శ్రామిక రైతు ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జిల్లా,నియోజకవర్గ నాయకులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మొంటా తుఫాన్ సమయంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి - పెడన కాంగ్రెస్ ఇన్‌చార్జ్ శొంఠి నాగరాజు



**విజయవాడ (లక్ష్యం న్యూస్)**,ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడి తీర ప్రాంతాలను ప్రభావితం చేస్తున్న మొంటా తుఫాన్ కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గాలులు, వర్షాలు తీవ్రంగా నమోదవుతున్న నేపథ్యంలో, పెడన నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ పెడన నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ శొంఠి నాగరాజు గారు విజ్ఞప్తి చేశారు.తుఫాన్ ప్రభావం గురించి మాట్లాడిన సందర్భంగా ఆయన తెలిపారు "ప్రజల ప్రాణ భద్రత అత్యంత ముఖ్యమైంది. ఎవరూ అధైర్యం చెందవద్దు. అవసరమైతే తప్ప బయటకు రావద్దు. విద్యుత్ తీగలు, చెట్లు, పాత గోడలు వంటి ప్రమాదకర ప్రాంతాల దగ్గర ఉండకూడదు. ప్రభుత్వం ప్రకటించిన సూచనలను ఖచ్చితంగా పాటించాలి. తుఫాన్ లాంటి ప్రకృతి విపత్తులు మన రైతు సోదరులకు కొత్తవి కావు. రైతన్నలు ఇంతకు ముందు ఎన్నో తుఫానులను ధైర్యంగా ఎదుర్కొన్నారు, ఈ మొంటా తుఫాన్ కూడా అదే ధైర్యంతో ఎదుర్కోవాలి. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇప్పటికే గ్రామాల వారీగా ప్రజలకు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం, త్రాగునీరు, వైద్య సాయం, తాత్కాలిక ఆశ్రయాలు ఏర్పాటు చేయబడతాయి." ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతూ "మొంటా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది. రైతుల పంటలకు నష్టం జరిగిన వెంటనే అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలి. పంట బీమా, విత్తనాలు, ఎరువులు మరియు నీటి పారుదల సదుపాయాలు అందుబాటులో ఉంచాలి. విద్యుత్, రోడ్లు, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. ప్రజలు ధైర్యం కోల్పోకూడదు ౦ ఇలాంటి తుఫానులు వస్తూ పోతూ ఉంటాయి కానీ మన బలాన్ని తగ్గించలేవు. ప్రజల భద్రత కోసం కాంగ్రెస్ పార్టీ ప్రతి గ్రామంలో సహాయక కేంద్రాలు ఏర్పాటు చేస్తుంది. ప్రజల సురక్షితే మా లక్ష్యం. ఈ కష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రతి కుటుంబం పక్కన నిలుస్తుందన్నారు".

## ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనపై ఉక్కుపాదం



**గుంటూరు అక్టోబర్ 27 లక్ష్యం ప్రతినిధి**
రాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపైకఠిన చర్యలు తప్పవని ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. రెండు రోజులపాటు



నగరంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 742 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ ఫెరడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు .భారత్ దేశంలో ప్రతి సంవత్సరం సుమారు రెండు లక్షల మంది వాహన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. మేము బాగా డ్రైవ్ చేస్తాము అనడం సరిపోదు. హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం," అనిఎస్పీ హెచ్చరించారు.18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనంఇవ్వడంచట్టవిరుద్ధంఅన్నారు. మైనర్స్ డ్రైవ్ చేస్తే, వారి తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటాం. లైసెన్స్ ఇవ్వకపోవడానికి కారణం ౦ ఆ వయసులో మెచ్యూరిటీ లేకపోవడం, కేర్‌లెస్‌గా డ్రైవ్ చేయడం వల్లే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి,''అని వివరించారు.ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఎస్పీ

## మొంథా తుఫాను నేపథ్యంలో అగ్నిమాపక శాఖ పూర్తి స్థాయిలో సిద్ధం

**గుంటూరు అక్టోబర్ 27 లక్ష్యం ప్రతినిధి**
మొంథా తుఫాను ప్రభావం నేపథ్యంలో సంభవించవచ్చిన అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు గుంటూరు జిల్లా అగ్నిమాపక శాఖ సిబ్బంది పూర్తి స్థాయిలో సన్నద్ధమయ్యారు. విపత్తు సమయంలో అవసరమైన సహాయ సహకారాలుఅందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో గుంటూరు అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ప్రత్యేక డెమో నిర్వహించారు.డెమోలో ప్రమాదం సంభవించినప్పుడు ఎలా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించాలి, ఏ పరికరాలను ఎప్పుడు



వినియోగించాలి వంటి అంశాలపై సిబ్బందికి ప్రాక్టికల్ శిక్షణ అందించారు. పరికరాల వినియోగంపై సిబ్బందికి క్షుణ్ణమైన సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమాన్ని అగ్నిమాపక శాఖ అధికారులు జ్ఞాన సుందర్, జిలానీ, కృష్ణారెడ్డి పర్యవేక్షించారు.తుఫాను సమయంలో ఎలాంటి ప్రమాదం జరిగినా వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వాలని ప్రజలను వారు కోరారు. సమాచారం అందిన వెంటనే సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని అవసరమైన సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు.రాష్ట్ర హోం శాఖ ఆదేశాల మేరకు అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నామని అగ్నిమాపక

## జిల్లావ్యాప్తంగా నేటి నుండి విజిలెన్స్ వారోత్సవాలు ఆరంభం

గుంటూరు అక్టోబర్ 27 లక్ష్యం ప్రతినిది
జిల్లా వ్యాప్తంగా సోమవారం నుండి విజిలెన్స్ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. కలెక్టరేట్లోని జిల్లా విజిలెన్స్ కార్యాలయంలో ఈ సందర్భంగా వారోత్సవాలు ప్రారంభం కార్యక్రమం జరిగింది .విజిలెన్స్ సిఐ చంద్రశేఖర్ , అప్పిలేట్ అధికారి శ్రావణ్ కుమార్ తో పాటు విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.అన్ని శాఖ కార్యాలయాల్లో విజిలెన్స్ వారోత్సవాలు సాగుతాయని వెల్లడించారు .కలెక్టరేట్లోని విజిలెన్స్ కార్యాలయంలో వారోత్సవ అవగాహన కార్యక్రమం జరిగింది. అవినీతి రహిత సమాజ స్థాపన దిశగాఅందరం ముందుకు సాగుదాం అని ప్రతిజ్ఞ గావించారు. వివిధ శాఖల్లో అవకతవకలు, అవినీతి పై ప్రజలు తమకు విలువైన సమాచారం అందించాలని గోప్యతకు భంగం రానీయకుండా చూస్తామని ,తద్వారా యాక్షన్ ప్లాన్ అమలు చేస్తామని చెప్పారు. పారదర్శక నీతివంతమైన కార్యాచరణసాగేలా విజిలెన్స్ శాఖ కృషి సాగిస్తుందని ప్రకటించారు.



## మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా మండలంలోని

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: తహసిల్దార్



**కొల్లిపర అక్టోబర్ 27 (లక్ష్యం న్యూస్)**
శ్రీయుత జిల్లా కలెక్టర్ గుంటూరు వారి మౌఖిక ఆదేశాల ప్రకారం రాబోవు మూడు రోజులలో అనగా ఈరోజు, రేపు, మరసటి రోజు (27.10.2025 %-% 29.10.2025) మండలంలో భారీ వర్షాలు కురుస్తాయని (1.85 %ఎఎ - 120.06 ఎఎ%), ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోని నిమిత్తం కొల్లిపర మండలం లోని ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండవలెనని, కృష్ణా నది పరివాహక ప్రాంతాల ప్రజలు ఎవరు చేపల వేటకు, గాని నదీ స్నానాలకు గాని వెళ్ళుట నిషేధించడమైనది. శ్రీయుత జిల్లా కలెక్టర్ గుంటూరు వారు స్కూళ్లకు మూడు రోజులు (27.10.2025 %-% 29.10.2025) సెలవులు ప్రకటించి ఉన్నారు, కావున మండలంలోని గ్రామస్తులు మీ పిల్లలను బయటకు పంపకుండా మీ ఇంట్లో అని సురక్షితంగా ఉండేటట్లు చూసుకొనవలెను. గ్రామాలలో ఉన్న ప్రజలు ఏదైనా ప్రమాదంలో ఉన్నట్లయితే వెంటనే తహసిల్దార్ కార్యాలయమునకు తెలియపరచవలసినదిగా కోరడమైనది. ఇందు నిమిత్తం తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ 24 గంటలు పాటు అందుబాటులో కలదు. గ్రామంలో జరుగు సంఘటనలు భారీ వర్షముల వలన ఆస్తి, పశు, ప్రాణ నష్టములు సంభవించుటకు అవకాశం ఉన్న ఎడల వివరములు ఉన్నత అధికారులకు వెంటనే తెలియపరచు నిమిత్తము తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నందు కే వంశీకృష్ణ, సీనియర్ సహాయకులు 9908568006 ని నియమించటమైనదని తెలియజేయడమైనది.

## మొంథా తుఫాన్ వల్ల ప్రజలకు, పశువులకు ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా చూడాలి



**కొల్లిపర అక్టోబర్ 27 (లక్ష్యం న్యూస్)**
మండలంలో మొ%శీ%థా తుఫాన్ ప్రభావంతో ప్రజలు ప్రాణాలకు, పశువులకు నష్టాలు జరగకుండా తక్షణమే ప్రజల్ని అప్రమత్తం చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా మత్స్య శాఖ అధికారి కిరణ్ కుమార్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశపు హాలు నందు ఎంపీడీవో వి విజయలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి మండల స్థాయి ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ జిల్లా మత్స్య శాఖ అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ మొ%శీ%థా తుఫాన్ ప్రభావం రానున్న మూడు రోజుల పాటు మండల గ్రామాలలో ఉంటుందని వెల్లడించారు. విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. ఈ మూడు రోజులు పాటు ఈ శాఖలకు సంబంధించినటువంటి అధికారులు ఎవరూ సెలవులు పెట్టవద్దని హెచ్చరించారు. అనంతరం అత్తులూరి వారి పాలెం, పిడపర్తి పాలెం, వల్లభాపురం, దావులూరు పాలెం, దావులూరు గ్రామాలలో ఎంపీడీవో వి విజయలక్ష్మి, తహసిల్దార్ జి సిద్ధార్థ లతో కలిసి పర్యటించి ఆయా గ్రామపంచాయతీలలో సమస్యాత్మక ప్రాంతాలు ఏవైనా ఉన్నాయా అని పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థాయి అధికారి నుండి మండల స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తతో మొ%శీ%థా తుఫాన్ ను ఎదుర్కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో సి హెచ్ భార్గవ్, తహసిల్దార్ జి సిద్ధార్థ్, స్పెషల్ ఆఫీసర్ జిల్లా మత్స్యశాఖ అధికారి కిరణ్ కుమార్, పశుసంవర్ధక శాఖ అధికారి ప్రభు కిషోర్, పంచాయతీరాజ్ ఏ ఈ అవుతూ సాంబిరెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ ప్రదీప్ కుమార్ , మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ శ్రీనివాసరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుధాకర్, మండల విద్యాశాఖ అధికారి ఝాన్సీ లత, వీఆర్వో భాస్కర్, పంచాయతీ కార్యదర్శులు అలకనంద తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానానికి మించినదానం మరొకటి లేదు

### తెలుగుదేశం పార్టీ నాయకులు కేసన రామకృష్ణ గౌడ్

**చెరుకుపల్లి అక్టోబర్ 27( లక్ష్యం న్యూస్ ):-**
అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని తెలుగుదేశం పార్టీ నాయకులు కేసన రామకృష్ణ గౌడ్ అన్నారు. మండలంలోని గూడవల్లి గ్రామంలో రేపల్లె నియోజకవర్గం సంస్కృతిక విభాగ అధ్యక్షుడు వీరంకి వెంకట శివ గౌడ్ ఆధ్వర్యంలో మాతృశ్రీ సూరమ్మ తల్లి శివకేశవ ఆలయాల వద్ద మాల ధరించిన స్వాములకు జరుగుతున్న సద్ది కార్యక్రమంలో



భాగంగా ఆరవ రోజు తెలుగుదేశం పార్టీ నాయకుల కేశవ రామకృష్ణ గౌడ్ కుమార్తె తనుశ్రీ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన స్వాములకు సద్ది ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కుమార్తె పుట్టినరోజు సందర్భంగా స్వాములకు సద్ది ఏర్పాటు చేయడం తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. ఈ అవకాశాలు కల్పించినటువంటి ఆర్గనైజర్ శివ కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
మంగళవారం 28-10-2025

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పై దాడి చేసిన రాకేష్ కిషోర్ ని అరెస్ట్ చేయాలి







**నవంబర్ 1 తేదీన హైదరాబాద్ లో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి దుడ్డు రామకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా ఇంచార్జ్**

నరసరావుపేట అక్టోబర్ 27 (లక్ష్యం న్యూస్)::
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయి మీద జరిగిన దాడిని ఖండిస్తూ ఈరోజు నరసరావుపేట పట్టణంలో విజయ రెసిడెన్సి హాల్లో చిరుగూరి నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ నరసరావుపేట నియోజకవర్గం ఇన్చార్జి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి దుడ్డు రామకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా ఇన్చార్జి దాసరి నాగయ్య మాదిగ ఎం ఈ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ముఖ్య అతిథిలుగా ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ దళితులు ఉన్నత స్థానంలో కూర్చోవడం కొంతమంది అగ్రకులాలకు గిట్టడం లేదు అందుకే ఈ దాడికి పాల్పడ్డారు ఇది చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడి కాదు యావత్తు న్యాయ వ్యవస్థ దళిత సమాజంపై జరిగిన దాడిగా భావించుకుంటాం అన్నిటికన్నా భారత రాజ్యాంగ మీద దాడి జరుగుతుంది, ఈ ఇలాంటి ఘటన పునరావతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు తక్షణమే కేంద్ర ప్రభుత్వం రాకేష్ కిషోర్ అరెస్టు చేయాలని నవంబర్ 1 తేదీన హైదరాబాద్ లో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనకు ప్రతి మండల, గ్రామాల,కళాశాల హాస్టల్ నుంచి అధిక సంఖ్యలో యువకులు విద్యార్థులు ఎమ్మార్పీఎస్ నాయకులు , తరలి రావాలని జిల్లా ప్రధాన నాయకత్వంలో బస్సులను ఏర్పాటు చేసుకొని హైదరాబాద్ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు కోటి మాదిగ,కనుమూరి కోటేశ్వరరావు మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు, రాములు మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి, మల్లవరపు బాబు మాదిగ ఎం ఎస్ పి జిల్లా నాయకులు,మక్కెన పుట్టయ్య మాదిగ ఎం ఎస్ పి రొంపిచర్ల మండలం ఇన్చార్జి, చరణ్ మాదిగ ఎం ఎస్ ఎఫ్ పట్టణ అధ్యక్షులు, మంద రాంబాబు మాదిగ సోషల్ మీడియా నాయకులు, కిట్టు రజిక పట్టణ నాయకులు స్టీఫెన్ మాదిగ పట్టణ నాయకులు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ని కలిసిన నీడ్స్ డైరెక్టర్ కె ప్రేమానందం

## నీడ్స్ సమస్త ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు









**నరసరావుపేట అక్టోబర్ 27 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లాలోని న్యూ ఎడ్యుకేషనల్ అండ్ ఎకనామిక్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ కె.ప్రేమానందం ఆదేశాల మేరకు ఈరోజు బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది చిలకలూరిపేట మండలం కావూరు గ్రామం, మరియు నరసరావుపేట మండలం ఇస్సపాలెం గ్రామం నందు అంగన్వాడీ టీచర్, సూపర్వైజర్లు సచివాలయం ఏఎన్ఎం సిబ్బందితో కలిసి ఈ క్యాంపు నిర్వహించబడింది. అనంతరం జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల కలిసిన నీడ్స్ డైరెక్టర్ కే. ప్రేమానందం, బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణా, బాల కార్మికులు పై అంశాలపై చర్చించడం జరిగింది జిల్లాలో మా సొసైటీ ద్వారా వీటిని నిర్మూలించే విధంగా నడుచుకుంటామని తెలిపారు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్







**తెనాలి అక్టోబరు 27(లక్ష్యంన్యూస్)**
తెనాలి డివిజన్ లో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహాతో కలిసి సోమవారం పర్యటించారు.తెనాలి మండలం కొలకలూరులో బకింగ్ హాం కాలువ, నందివెలుగు గ్రామంలో నిజాంపట్నం కాలువ, తూర్పు పశ్చిమ కాలువలు పరిశీలించారు.కొల్లిపర మండలం అత్తోట కూడలి వద్ద పంట పొలాల కాలువను, వల్లభాపురం వద్ద కాలువను పరిశీలించారు. వర్షాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని కోరారు. పంట కాలువలు నిర్వహణకు అవసరమగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామం ప్రాథమిక పాఠశాల, మంగళగిరి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను తనిఖీ చేశారు. సంచార జీవనం సాగిస్తున్న వారిని, తాత్కాలిక గుడారాలు, ప్రమాదకరంగా ఉన్న నిర్మాణాలలో నివసిస్తున్న వారిని పునరావాస కేంద్రాలకు తరలించడం జరుగుతోందని చెప్పారు. పునరావాస కేంద్రాలలో ఆహారం, వసతి, మరుగుదొడ్ల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

**పెదకొండూరు రహదారి పనులు ప్రారంభించాలి**

విజయవాడ - రేపల్లె రహదారిలో దుగ్గిరాల మండలం పెదకొండూరు వద్ద 650 మీటర్ల మేర రహదారి పనులు దీర్ఘకాలంగా నిలిచిపోయాయని గ్రామస్థులు తెలియజేయడంతో తక్షణం రహదారి పనులు ప్రారంభించాలని ఆర్ అండ్ బి ఇంజనీర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అత్తోట కూడలి వద్ద పంట పొలాల కాలువను పలువురు ఆక్రమించడం వలన నీటి పారుదల సక్రమంగా జరగక అధిక వర్షాలు సమయంలో పంట పొలాలపైకి నీరు పారుతుందని రైతులు తెలిపారు. వల్లభాపురం వద్ద కాలువ నుండి పంటల మునకు నివారించుటకు ఎత్తిపోతల పథకం నిర్మించడం శ్రేయస్కరం అని అచ్చుటి రైతులు వివరించారు. నీరుకొండ ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ వద్ద గతంలో నీటి ప్రవాహం వచ్చిన దృష్ట్యా ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సిబ్బంది క్షేత్ర స్థాయిలో ఉండాలని అన్నారు. జిల్లా యంత్రాంగం ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనుటకు సర్వం సిద్ధంగా ఉందని చెప్పారు. మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కమిషనర్ అలీమ్ భాషా మాట్లాడుతూ మంగళగిరి కొత్తపేటలో కొండ ఒడ్డున ఉన్న 84 కుటుంబాలను మంగళగిరి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో పునరావాసం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ కె. తులసి, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం, జిల్లా మత్స్య శాఖ అధికారి పి.ఎన్.కిరణ్ కుమార్, తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలి: కలెక్టర్ వినోద్ కుమార్




**బాపట్ల అక్టోబర్27(లక్ష్యం న్యూస్)**
మొంథా తుపాను ప్రభావం దాటికి లో తట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేలా యుద్ధ ప్రాతిపదికన పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి జిల్లా అధికారులకు సోమవారం వీక్షణ సమావేశం ద్వారా ఆయన పలు సూచనలు చేశారు. తుపానుకు ప్రాణ నష్టం ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. స్థిరమైన నిబంధనలు అనుసరించి కేంద్రాలు నడపాలన్నారు. ఐదు నియోజకవ ర్గాలలోని 944 నివాస ప్రాంతాలలో లో తట్టు ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలలోని వారి కొరకు ప్రభుత్వ పాఠశాల లను పునరావాస కేంద్రాలుగా ఏర్పాటు చేయాలన్నారు. లో తట్టు ప్రాంతాల్లో 1,547 మంది గర్భిణీలు, బాలింతలను గుర్తించామని, తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. అత్యవసర పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా అధిక వర్షాలు కురిసే జిల్లాలోని 20 మండలాలకు బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కొక్క మండలానికి మూడు చొప్పున మొత్తం 60 బస్సులను మండల కేంద్రాలలో సిద్ధంగా ఉంచాలన్నారు. సచివాలయాల వద్ద జెసిబి యంత్రాలు, చెట్లు పడితే తొలగించడానికి కోత యంత్రాలను సిద్ధంగా ఉంచాలన్నారు. జిల్లాలోని 455 మొబైల్ ఫోన్ టవర్స్, సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉంచాలన్నారు. అత్యవసర పరిస్థితుల నేపథ్యంలో డ్రోన్లు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రత్యేక అధికారి వేణుగోపాల్ రెడ్డి, ఎస్పి ఉమామహేశ్వర్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్ భావన, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే రద్దు విషయం తెలియక

## కలెక్టరేట్ ,ఎస్పీ కార్యాలయాలు వద్ద పలువురు బాధితుల నిరీక్షణ






**గుంటూరు అక్టోబర్ 27 లక్ష్యం ప్రతినిధి**
భారీ తుఫాన్ నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్లో, ఎస్పీ కార్యాలయంలో జరిగే ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా అధికార యంత్రాంగం రద్దు చేసింది. సోమవారం నాడు గ్రీవెన్స్ డే ఉండదని పత్రిక ముఖంగా, రెండు రోజుల క్రితమే ప్రకటించింది. తుఫాన్ నేపథ్యంలో ఈ రద్దు చేసినట్లు వెల్లడించింది. అయితే ఈ విషయం తెలియక కొందరు బాధితులు, జిల్లా నలుమూలల నుండి కలెక్టర్ కార్యాలయాన్ని ,ఎస్పీ కార్యాలయాన్ని ఆశ్రయించారు. తమ తమ సమస్యలను విన్నవించుకునేందుకు గ్రీవెన్స్ డే కార్యాలయం వద్ద నిరీక్షించారు. అయితే కొందరు మీడియా ప్రతినిధులు గ్రీవెన్స్ డే రద్దయిందని తెలపడంతో వాళ్లు ఉసురుమంటూవెళ్లిపోయారు. ఈ సందర్భంగా తమ సమస్యలను మీడియాకు విన్నవించారు. నగరంలోని కొత్తపేట శివాలయం వద్ద చెరుకు రసం వ్యాపారం నిర్వహించే సుబ లక్ష్మమ్మ అనే ఆమె చెరుకు రసందుకాణం నిర్వహిస్తుండగా, రోడ్డుపై ట్రాఫిక్కు అడ్డంగా ఉందంటూ మున్సిపల్ సిబ్బంది ,చెరుకు రసం మిషన్ ను కార్యాలయానికి తరలించారు .అనంతరం ఆమె వెళితే కొత్త చెరుకు రసం మిషన్ స్థానంలో, పాతది ఉండడంతో ఆమె నిర్ఘాంత పోయింది. విషయాన్ని నగర కమిషనర్ కు విన్నవించింది. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసేందుకు వచ్చి, గ్రీవెన్స్ డే రద్దు కావడంతో వెనుదిరిగింది. అలాగే పాత గుంటూరు కు చెందిన ప్రవల్లిక అనే ఆమె తన పిల్లలతో ఎస్పీ కార్యాలయానికి వచ్చింది తన భర్త సతీషపై ఉన్న రౌడీషీట్ను ఎత్తివేయాలంటే సుమారు లక్ష రూపాయల దాకా డబ్బులు ఖర్చయిదంటూ నారని, అయితే అంత ఇచ్చుకునే స్తోమత తమకు లేదని వాపోయింది. తన భర్త పై ఉన్న రౌడీ షీట్ ఎత్తివేయాలని ఆమె కోరింది. తన భర్త అనారోగ్యంతో ఉన్నాడని ,పిల్లలను చదివించుకోలేని పరిస్థితిలో ఉన్నామని ,అయితే రౌడీషీట్ ఉండడంతో పోలీసులు నిత్యం స్టేషన్ కి పిలిపిస్తూ ఇబ్బందులు పెడుతున్నారని ఆమె వాపోయింది .జిల్లా ఎస్పీ జోక్యం చేసుకొని తన భర్త పై ఉన్న రౌడీ షీట్ను ఎటువంటి ఖర్చు లేకుండా ఎత్తివేసే విధంగా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించింది. అలాగే పలువురు బాధితులు తమ తమ సమస్యలను విన్నవించారు.

# ప్రమాదకారంగా మారిన అంగన్వాడి కేంద్ర









**నరసరావుపేట అక్టోబర్ 27 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం ఇస్సపాలెం గ్రామం లోనీ ఎస్సీ కాలనీ నందు అంగన్వాడి కేంద్రం ప్రమాదకరంగా మారింది అని పల్నాడు జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పచ్చిగోళ్ల రవిచంద్ పేర్కొన్నారు,అనంతరం మాట్లాడుతూ ఇస్సాపాలెం గ్రామం లోని ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రం చాలా దారుణంగా ఉంది ఇటీవల కురిసిన వర్షాల వల్ల పెచ్చులు ఊడి పడే విధంగా తయారయ్యింది అంగనవాడి కేంద్రం బిల్డింగ్ సీలింగ్ మొత్తం పగుళ్లు వచ్చాయి సీలింగ్ లో నుండి పిచ్చి మొక్కలు మొలిచాయి ఎస్సీ కాలనీలో నివసిస్తున్న ప్రజలు తమ పిల్లలని అంగనవాడి కి పంపాలంటేనే భయాందోళననికి గురవుతున్నారు. ఈ అంగనవాడి నీ పక్కనే ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో రెండు గదులు ఖాళీగా ఉన్నాయి అంగన్వాడీ కేంద్రాన్ని ప్రాథమిక పాఠశాల కి తాత్కాలికంగా తరలించి, నూతన బిల్డింగ్ కట్టించవలసిందిగా కోరారు. వచ్చేనెల నవంబర్ ఒకటో తేదీ నుండి అంగన్వాడి కేంద్రాన్ని ప్రాథమిక పాఠశాలలోకి తరలించే విధంగా నిర్ణయం తీసుకోవాలని మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఉన్నతాధికారులు దిని పై స్పందించవలసిందిగా కోరారు.

# కార్తీక సోమవారం సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు భక్తిమయ పూజలు





**నరసరావుపేట అక్టోబర్ 27 (లక్ష్యం న్యూస్)::**
కార్తీక మాసంలో మొదటి సోమవారం నరసరావుపేట నియోజకవర్గం భక్తిమయం అయింది. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఉదయాన్నే పట్టణంలోని శివుని బొమ్మ సెంటర్లో ఉన్న శివుని భక్తి భావంతో దర్శించుకున్నారు స్థానికులతో ముఖ్యంగా చిరు వ్యాపారులతో అనురాగంతో పలకరించారు. నరసరావుపేట నడిబొడ్డు లోని ప్రసిద్ధ శివాలయంలో ఈ ఆచారాలు జరిగాయి. శివలింగానికి అభిషేకాలు చేసి, కొబ్బరికాయలు కొట్టారు. తర్వాత హారతి అర్పించి, శివుని ఆశీస్సులు పొందారు. కార్తీక మాసంలో శివపూజలు చేసుకోవడం ద్వారా ప్రజలకు ఆధ్యాత్మిక శాంతిని అందించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. "శివుని కృపతోనే మన ప్రజల జీవితాలు సుఖమయం కావాలి. ఈ పవిత్ర మాసంలో అందరూ భక్తిభావంతో పూజలు చేసుకోవాలి" అని ఆయన అన్నారు. ఆలయ ప్రాంగణంలో స్థానిక చిన్న వ్యాపారులు, భక్తులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. వారిని ఒక్కొక్కరును ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే, వారి సమస్యలు వినిపించుకున్నారు. మీరు మా గ్రామాల పునాది మీ వ్యాపారాలు మరింత మెరుగుపడాలంటే, ప్రభుత్వ పథకాల ద్వారా సహాయం అందిస్తాం అంటూ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, స్థానికులు ఎమ్మెల్యే భక్తి, సామాజిక బాధ్యతల పట్ల మెచ్చుకున్నారు. కార్తీక సోమవారాలు శైవ భక్తులకు ప్రత్యేకమైనవి. ఈ రోజు శివపూజలు చేసుకోవడం వల్ల పాపాలు తొలగి, మంగళకర ఫలితాలు లభిస్తాయని ఆధ్యాత్మికులు చెబుతున్నారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహాన్ని మరింత పెంచింది.

# శిధిలావస్థకు చేరిన గోడకు మరమ్మత్తులు

## స్పందనకు వందనం



మంగళగిరి అక్టోబర్ 27 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)
కూలితే ప్రాణాలు పోతాయి జాగ్రత్త అంటూ పెద్ద కోనేరు కు వెళ్లే వీధిలో బాలాంబ సత్రం ప్రహరీ గోడ పై ఈనెల (అక్టోబర్) 25వ తేదీన సోషల్ మీడియాలో కథనం ప్రచురితమైంది. స్పందించిన మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థాన అధికారులు ప్రహరీ గోడలోని శిధిలావస్థకు చేరిన భాగానికి మరమ్మత్తులు చేయించారు. స్పందించి చర్యలు చేపట్టినందుకు స్థానికులు అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

మంగళవారం 28-10-2025

# ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకానికి పేరు మార్చగలరేమో గానీ పథకాన్ని తీసివేయలేరు



- ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు విద్య మరియు వైద్య రంగాల కు ప్రాధాన్యతనివ్వాలి
- జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**నరసరావుపేట అక్టోబర్ 27 (లక్ష్యం న్యూస్)::**
స్థానిక గుంటూరు రోడ్ లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ రాష్ట్ర చరిత్రలో దివంగత మహనేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరు ఇప్పటికీ ప్రతి పేదవాడి గుండెల్లో ఉంది అంటే దానికి ముఖ్య కారణం ఆరోగ్యశ్రీ పథకం దేశంలోనే రోల్ మోడల్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం. బడుగు, బలహీన,పేద వర్గాలు కార్పొరేట్ వైద్యం చేయించుకోవడానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకం వల్ల అనేక పేద కుటుంబాల వారు చనిపోకుండా కాపాడబడ్డారు గుండె ఆపరేషన్ ,క్యాన్సర్ చికిత్స లాంటి వ్యాధులే కాకుండా దాదాపు 3007 జబ్బులకు 2000 హాస్పిటల్స్ ద్వారా చికిత్సను అందిస్తున్నారు ఏ ప్రభుత్వం వచ్చినా వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని పేరు మార్చగలరు తప్ప పథకాన్ని తీసివేయలేరు, అంటే ఈ పథకం ప్రజల్లోకి ఎంతగా వెళ్లిందో అర్థం చేసుకోవాలి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాం లో 1700 జబ్బులను ఆరోగ్య శ్రీ పథకం ద్వారా అమలుపరిస్తే, జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 3007 జబ్బులకు ఈ పథకం ద్వారా చికిత్స చేయడం జరిగింది వెయ్యి రూపాయలు ఖర్చయ్యే సామాన్య జ్వరాల దగ్గర నుంచి కోవిడ్ మహమ్మారి లాంటి జబ్బులకు కూడా ఆరోగ్యశ్రీ పథకంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి చికిత్స అందించి కోవిడ్ సమయంలో దాదాపు 700 కోట్ల పైచిలుకు డబ్బులను ఖర్చు పెట్టడం జరిగింది వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీ పథకంలో నెట్వర్క్ ఆసుపత్రుల సంఖ్యను 900 నుంచి 2000 పెంచారు ప్రభుత్వ వైద్యులకు కూడా ఈ పథకంలో 25% వాటా కేటాయించడం జరిగింది. 5 సం కాలంలో జగన్మోహన్ రెడ్డి గారు దాదాపు 45 లక్షల పదివేల మందికి ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఆపరేషన్లు చేశారు ,ఐదు సంవత్సరాల కాలంలో సుమారు 1342 కోట్లు ఖర్చు పెట్టారు వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో గత ఐదు సంవత్సరాల కాలంలో ఈ రాష్ట్రంలో 1.43 కోట్ల మందికి కుటుంబాలకు ఆరోగ్య శ్రీ కవరేజ్ అందుబాటులోకి వచ్చింది ఈ రోజు కూటమి ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకాన్ని నిర్వీరం చేశారు కేవలం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేరు,వైయస్ రాజశేఖర్ రెడ్డి పేర్లు వినపడకూడదు అనే ఏకైక లక్ష్యంతో ఈ ఆరోగ్య శ్రీ పథకాన్ని నిర్వీర్యం చేయడం జరుగుతుంది ఆరోగ్యశ్రీ అక్కుర్ ఆసుపత్రులకు సుమారు 3000 కోట్ల రూపాయలను ఈ కూటమి ప్రభుత్వం బకాయిలు పెట్టడం జరిగింది. దీనివల్ల ఈరోజు ప్రైవేట్ ఆస్పత్రులలో సిబ్బందికి జీతాలు చెల్లించలేక ,వారిని తొలగించి సిబ్బందిని తగ్గించుకోవడం జరుగుతుంది ఆసుపత్రి యాజమాన్యాలు తమ ఆసుపత్రి అభివృద్ధి కోసం మరియు ఎక్విప్మెంట్ కోసం బ్యాంకు రుణాలు తీసుకోవడం జరిగిందని, ఆ రుణాలకు సంబంధించి ఈఎంఐ కట్టలేని పరిస్థితిలో ఆసుపత్రులు ఉన్నాయని, ఈ దుస్థితికి కూటమి ప్రభుత్వమే కారణము మొన్నటిదాకా ఆరోగ్య శ్రీ కింద నెట్వర్క్ ఆసుపత్రులలో 9000 ఆపరేషన్లు జరిగితే ఆ సంఖ్య ఇప్పుడు 3000 వేలకు తగ్గిందని అవి కూడా ప్రభుత్వ ఆసుపత్రులలో మెడికల్ కళాశాలలో మాత్రమే జరుగుతున్నాయి 18 రోజుల నుంచి ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాల సమ్మె చేస్తుంటే కనీసం ఆ ప్రతినిధులను చర్చలకు కూడా పిలవకుండా ఈ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ,కేవలం 250 కోట్లు అరకొరకంగా ఇచ్చి చేతులు దులుపుకున్నారని, జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి 17 మెడికల్ కళాశాలలకు అనుమతి తీసుకొస్తే, ఈ కూటమి ప్రభుత్వం వాటిని పప్పు బెల్లా లుగా తన అనుచరులకు అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నారని నెట్వర్క్ ఆస్పత్రులకు కూటమి ప్రభుత్వం డబ్బులు చెల్లించ నందున అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. 101 మరియు108 సేవలు గతంలో అరబిందో, జీవికే లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఆధ్వర్యంలో నడిపించారని, ప్రస్తుత టిడిపి ప్రభుత్వం ఈ 101 ,108 సేవలను తెలుగుదేశం పార్టీ డాక్టర్ల సంఘం అధ్యక్షునికి అప్పుజెప్పడం జరిగిందని ,ఐదు కోట్ల టర్నోవర్ కూడా లేని ఈ కంపెనీకి ఏ విధంగా టెండర్ ఇచ్చారని ,టెండర్లను కూడా పిలవకుండా నామినేషన్ పద్ధతిలో టిడిపి డాక్టర్ అధ్యక్షుడికి ఈ సేవలను అప్పజెప్పడం అన్యాయమని తెలియజేశారు ప్రజల ఆరోగ్యం పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని ,ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులు 18 రోజుల నుంచి సమ్మె చేస్తుంటే ఈ కూటమి ప్రభుత్వం పిలిచి మాట్లాడే పాపాన పోలేదని, చర్చలకు పిలవడానికి ఈ ఈ ప్రభుత్వ పెద్దలకుసమయం లేదా? ప్రజా ఆరోగ్యమంటే నిర్లక్ష్యమా? అని సూటిగా ప్రశ్నించారు ! మీ ప్రభుత్వానికి కోపం ఉంటే వైయస్ రాజశేఖర్ రెడ్డి మరియు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మీద కోపం ఉండొచ్చు కానీ ప్రజలు ఏం చేశారు? పేద ప్రజల ఆరోగ్యం మీద ఎందుకు ఇంత కోపం? అని తీవ్రంగా విమర్శించారు తక్షణమే ఆరోగ్యశ్రీనెట్వర్క్ హాస్పిటల్స్ కొరకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి దాని ద్వారా నెలకు 300 కోట్ల రూపాయలు కేటాయిస్తే ఆరోగ్యశ్రీ పథకం బ్రహ్మాండంగా పనిచేస్తుందని, ఆరోగ్యశాఖ మంత్రి నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలను పిలిచి చర్చలు జరపాలని చంద్రబాబు నాయుడు మరియు లోకేష్ విదేశీ పర్యటనలు మానుకొని క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో ఈ రాష్ట్రంలో పరిశీలన చేయాలని, ప్రజా రోగ్యం కోసం పనిచేయమని, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం నరకాలంలో రెండు లక్షల కోట్లు అప్పు తీసుకొచ్చిన ఈ ప్రభుత్వం ఆ డబ్బును ఏం ఏం చేసింది? అమరావతి రాజధాని నిర్మాణం జరగడం లేదని, పోలవరం ప్రాజెక్టును కేంద్రమే అమలు చేస్తుందని ,సూపర్ సిక్స్ లో ఏ పథకం కూడా సక్రమంగా అమలు చేసిన పాపాన పోలేదని, ఈ సూపర్ సిక్స్ పథకం అట్టర్ ఫ్లాప్ అయిందని,ఒక్క తల్లికి వందనం పథకానికి తప్ప ఏ పథకానికి సక్రమంగా డబ్బులు ఇవ్వలేదని ఇన్ని లక్షల కోట్లు అప్పు చేసి కనీసం ప్రజల ఆరోగ్యం మీద ఎందుకు ఖర్చు చేయడం లేదని ప్రశ్నించారు? ఇప్పటికైనా ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రుల సమాఖ్య ప్రతినిధులతో చర్చలు జరిపి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఆరోగ్య శ్రీ పథకాన్ని భీమా పరిధిలో చేరుస్తామని ఈ ప్రభుత్వం చెప్పటం జరుగుతుందని, ఆరోగ్య శ్రీ పథకాన్ని ఆపేయాలని చూస్తుందని ,భీమా పరిధిలోకి ఆరోగ్య శ్రీ పథకం చేరిస్తే దాంట్లో ఎన్నో అడ్డంకులు వస్తాయని, ప్రతిదానికి భీమా కంపెనీలు కొరివి పెట్టి పేద ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటారని, ఆరోగ్యశ్రీ పథకాన్ని తప్పనిసరిగా కొనసాగించాలని, గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి తద్వారా నుంచి డబ్బులను నెట్వర్క్ ఆసుపత్రులకు చెల్లించాలని,ప్రజాస్వామ్యంలో వైద్య మరియు విద్యా రంగాలకు ఏ ప్రభుత్వమైనా ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# మొంథా తుఫాన్ నేపథ్యంలో

## ప్రజలకు అప్రమత్తత సూచనలు - అధికారుల పరిశీలన



**మంగళగిరి అక్టోబర్ 27 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
రానున్న మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో సోమవారం మంగళగిరి మండల అధికారులు ప్రజల్లో అప్రమత్తత చర్యలు చేపట్టారు. మండల తహసిల్దార్ %ుె% ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ దినేష్ రాఘవేంద్ర, మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ కలిసి చిన్న కాకాని గ్రామంలో దీన్ దయాల్ నగర్ ప్రాంతాన్ని సందర్శించారు...ఈ సందర్భంగా అధికారులు అక్కడి ప్రజలకు వాతావరణ పరిస్థితుల తీవ్రతను వివరించి, తుఫాన్ ప్రభావం అధికమైతే సురక్షితంగా ఉండేందుకు పునరావాస కేంద్రంగా ఏర్పాటు చేసిన చినకాకాని హైస్కూల్‌కు వెళ్లాలని సూచించారు. గాలివానలు, భారీ వర్షాలు, విద్యుత్ లైన్ల సమీపంలో సంచరించవద్దని, పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే, తుఫాన్ సమయంలో అధికారులు, పోలీసు సిబ్బంది సమన్వయంతో అవసరమైన సహాయక చర్యలు చేపడతామని తహసిల్దార్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు కౌన్సిలింగ్




## - మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని హెచ్చరిక
## - గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్

**మంగళగిరి అక్టోబర్ 27 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మంగళగిరి రూరల్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గత శని, ఆదివారాల్లో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ తనిఖీల్లో మైనర్ల చేత డ్రైవింగ్, సెల్‌ఫోన్ వాడుతూ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ వంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో మొత్తం 23 వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ తెలిపారు... సోమవారం మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వాహనదారులకు, వాహనాలు నడిపిన మైనర్ల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళగిరి గ్రామీణ చిరుమామిళ్ల వెంకట్ మాట్లాడుతూ మైనర్ బాలుర తల్లిదండ్రులు, వాహన యజమానులను పిలిపించి రోడ్డు భద్రతా అవగాహన, కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా నిరోధించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వలన ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్ఐ వెంకట్ సూచించారు.ప్రజలు రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని, చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు కారణమవుతుందని గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ హెచ్చరించారు.

# శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గా ఆరవీటి సుబ్రహ్మణ్యం

**గిద్దలూరు అక్టోబర్27 (లక్ష్యం న్యూస్)**
గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల సమక్షంలో పదవీ ప్రమాణ స్వీకారం చేసిన ఆలయ ధర్మకర్తల మండలి..



గిద్దలూరు పట్టణంలో ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి వారి ఆలయ ధర్మకర్తల మండలికి నూతన చైర్మన్ గా గిద్దలూరు పట్టణానికి చెందిన టీడీపీ నాయకులు, శ్రీ ఆరవీటి సుబ్రహ్మణ్యం మరియు ఆలయ ధర్మకర్తలుగా దుర్భాక అనిల్ శాస్త్రి, గంటా కృష్ణారెడ్డి, మోడీగారికృష్ణ, రాచర్ల కాసులు, మరడ మంగమ్మ, రావూరి లక్ష్మీదేవి, బెల్లం అనసూయ, వేములపాటి లక్ష్మీదేవి గార్లు పదవీ ప్రమాణ స్వీకారం చేసి, బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు %ుె% గిద్దలూరు శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు ముఖ్య అతిధులుగా హాజరవ్వగా నూతన ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి, స్థానిక నాయకులు పూర్ణకుంభంతో, మేళతాలాలతో ఘన స్వాగతం పలికారు.. ఎమ్మెల్యే ముత్తుముల సమక్షంలో ఆలయ నూతన ధర్మకర్తల మండలి చైర్మన్ మరియు ధర్మకర్తలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ధర్మకర్తల మండలికి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గారు పూలమాల శాలువాలతో సన్మానించి శు భాకాంక్షలు తెలియచేశారు. ఆలయ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కార్తీకమాస మహోత్సవాలు, దైవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలన్నారు.. ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి చిక్కుడు శ్రీనివాసులు, %=ుదీ% ఓఎస్డి సన్నిధి మురళీ కళ్యాణి, గిద్దలూరు నియోజకవర్గ జనసేన నాయకులు బెల్లంకొండ సాయిబాబు, టీడీపీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి, దప్పిలి కాశిరెడ్డి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, అమ్మవారిశాల ఆలయ కమిటీ చైర్మన్ వాడకట్టు రంగ సత్యనారాయణ, బీజేపీ నాయకులు పిడతల రమేష్ రెడ్డి, జేవీ నారాయణ, జనసేన జిల్లా నాయకులు లంకా నరసింహారావు, నటుకుల శ్రీను, పాలుగుళ్ళ శివారెడ్డి, జిలకర సత్యం, గంజీ వీరయ్య, వేములపాటి చంటి, పట్టణ కౌన్సిలర్లు బిల్లా రమేష్, లోక్కు రమేష్, షేక్ పెద్ద వలి, బూనబోయిన చంద్రశేఖర్, షేక్ షేక్షావలి మరియు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# శివ నామ స్వరముతో మారుమోగిన కాకాని శివాలయం



**పెదకాకాని, అక్టోబర్ 27 లక్ష్యం న్యూస్ :**
కార్తీకమాసము మొదటి సోమవారము పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో వేకువజామున నుండే భక్తులు యజ్ఞాలబావి వద్ద కార్తీక పుణ్య స్నానములు ఆచరించి భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగములో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు చేసుకున్నారు. శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకములు జరిపించుకున్నారు. భక్తులకు ఏ విధమ్మైన అసౌకర్యములు కలుగకుండ ఆలయ ఉపకమీషనరు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. వాతావరణము ప్రతికూలత దృష్ట్యా ఉదయం గం.8.00 నుండి మూల విరాట్‌కు అభిషేకములను నిలుపుదల చేసి భక్తుల దర్శనమునకు తర్వితగతిన పూర్తి అగుటకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. కార్తీకమాస మొదటి సోమవారము భక్తుల రాకతో ఆలయములో కార్తీకమాస సందండి నెలకొంది. ఆలయ శానిటేషన్ విషయమ్మె ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహించారు. అన్నప్రసాదము భక్తులు అధిక సంఖ్యలో స్వీకరించినారు. క్యూలైనులలో భక్తులకు ఉచితముగా పాలు, మజ్జిగ, త్రాగునీరు దేవస్థానము వారు అందించినారు.ఆలయ ప్రాంగణములో భక్తులు పొంగళ్ళను శ్రీ స్వామి వారికి నివేదించుకుని ప్రభలతో ఆలయ ప్రాంగణములో మేళతాళములతో ప్రదక్షణలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. పెదకాకాని పోలీసు స్టేషన్ సీఐ నారాయణస్వామి శాంతి భద్రతలను స్వయముగా పర్యవేక్షించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.సోమవారము వివిధ సేవా రుసుములు, అన్నదాన విరాళములు, ప్రసాద విక్రయము ద్వారా రూ.7,00,000/-లు ఆదాయము వచ్చినదని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు.సోమవారము శ్రీ స్వామి వారిని దర్శించుకున్న వారిలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.సుజాత, గుంటూరు జిల్లా 1వ అదనపు కోర్టు న్యాయమూర్తి మీసాల రాజేశ్వరి, లేబర్ డిపార్టుమెంట్ జాయింట్ కమీషనరు, లేబర్ డిపార్టుమెంట్ డిప్యూటీ కమీషనరు, పోలీసు ఉన్నతాధికారులు, వివిధశాఖల అధికారులు తదితరులు దర్శించుకున్నవారిలో ఉన్నారు.



కార్తీకమాస నందు పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి క్షేత్రమునకు విచ్చేసి శ్రీ స్వామి వారిని అత్యంత భక్తి శ్రద్ధలతో దర్శించుకొని ఆలయ ప్రాంగణములో కార్తీకమాస దీపారాధనలు చేసుకొని శ్రీస్వామి వారికి అభిషేకములు జరిపించుకొనవలసినదిగా దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు.





# మొంథా తుఫాన్ నేపథ్యంలో

## అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి.

## - కమిషనర్ అలీం బాష
## - పునరావాస కేంద్రాల పరిశీలన



**మంగళగిరి అక్టోబర్ 27 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
మొంథా తుఫాన్ తీవ్రంగా మారుతుందనే హెచ్చరికలతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. సోమ, మంగళ వారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలతో పాటు బలమైన గాలులు వీస్తాయన్న హెచ్చరికతో నగరపాలక సంస్థ, రెవెన్యూ, పోలీస్ తో పాటు ఇతర శాఖల అధికారులు అప్రమత్తమయ్యారు. మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి లో ఎనిమిది పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు నగర పాలక సంస్థ కమిషనర్ అలీంబాష తెలిపారు. ఆయా పునరావాస కేంద్రాలను సోమవారం ఆయన పరిశీలించి అన్ని శాఖల అధికారులు తుఫాన్ ఏ విధంగా సంభవించినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. తుఫాన్ తీవ్రతను బట్టి లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.

# ఎన్టీఆర్ జిల్లా నందిగామలో కె ఎమ్ ఆర్ హాస్పటల్ వద్ద రోడ్డు ప్రమాదం




నందిగామ కేఎంఆర్ హాస్పిటల్ వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు దాటుతున్న యువతి గొర్రెపాటి జ్యోతి 21సం " కారు ఢీకొనడంతో గాలిలో ఎగిరి రోడ్డు పక్కన పడి గాయాల పాలయింది.కేఎంఆర్ హాస్పిటల్ ట్రైనింగ్ నర్సుగా పనిచేస్తుందని సమాచారం.ప్రస్తుతం అదే హాస్పిటల్లో చికిత్స పొందుతుంది ఢీకొన్న కారు, కారులో డ్రైవింగ్ చేసిన వ్యక్తి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# భద్రత పరికరాలు లేకుండా పనిచేస్తున్న క్వారీ యాజమాన్యం నిర్లక్ష్యానికి మరో కార్మికుడు బలి

## ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్IFTU




**ఇబ్రహీంపట్నం మండలం**

దోనబండ క్వారీలో ప్రమాదం..ఆర్ పి ఆర్ క్వారీలో ఘటన బ్లాస్టింగ్ కోసం కొండపై గాతాలు వేస్తున్న సమయంలో పైనుండి పడిపోయిన వ్యక్తి... పరిస్థితి విషమం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందిన కార్మికుడు కాచవరానిచెందిన ఉప్పుతల కృష్ణగా గుర్తింపు మృతి చెందిన కార్మికుడు ఉప్పు తల కృష్ణకు 25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు దనబండ క్వారీ కార్మికులుభద్రత పనిముట్లు లేకుండా పనిచేయించడమే తప్పయితే చనిపోయిన కార్మికుడు కుటుంబానికి సరైన న్యాయం జరగకుండా అడ్డుపడుతూ కార్మికుల కుటుంబాలను భయాందోళన గురి చేస్తూ కార్మికుల జీవనోపాధిని లాగేస్తూ పొట్ట కొడుతున్న క్వారీ యాజమాన్యం రోడ్డున పడుతున్న కార్మికుల కుటుంబాలు అధికార యంత్రాంగం మాత్రం ప్రమాదాలు జరిగినప్పుడు నామ మాత్రం చెకింగ్ నిర్వహించి తరువాత పట్టించుకోనని పరిస్థితి ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏ క్వారీ లో ఎంత ఎత్తుకు పరమేసన్ ఉన్నదో లేదో కనుక్కొని సేఫ్టీ పరికరాలు లేకుండా పనిచేస్తున్న క్వారీలను తక్షణమే నిలిపివేయాలని ఐఎఫ్టియుగా అధికారులు డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి హరికృష్ణారెడ్డి బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి కొప్పులకుమార్ ధన బండ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రవీంద్ర మరియు దన బండ క్వారీ కార్మికులు

# హంసలదీవి బీచ్ వద్ద మొంథా తుఫాన్ ప్రభావం..!



హంసలదీవి బీచ్ వద్ద ప్రస్తుతం సాధారణ పరిస్థితి కంటే కోచం అధికంగా అలలు ఎగిసిపడుతున్నాయి.ఈనేపథ్యంలో రెవిన్యూ,పోలీస్ ఫారెస్ట్, మెరైన్ అధికారులు అప్రమత్తమయ్యారు. మత్స్యకారులు అధికారుల ముందస్తు సూచనల మేరకు వేట బొట్లను పాలకాయతిప్ప వద్దకు చేర్చారు.కోడూరు మండల వ్యాప్తంగా స్వల్ప పాటిగా వర్షం కురుస్తుంది.

# పొలం లోయువతి పాముకాటుకు గురి



పెనుగంచిప్రోలు గ్రామంలో సత్రం సెంటర్ దగ్గర బిసి కాలనీలోనివసిస్తున్న భవాని పాము కాటు కు గురైన బత్తుల భవానిపొలం పనులకు వెళ్లి నప్పుడు పొలంలోనే పాముకాటు వేయగా.ఆ సమయంలో వెంటనే హుటాహుటిన గవర్నమెంట్ హాస్పిటల్ తరలించగా డా" నాగరాణి మరియు , సిబ్బంది వెంటనే పాము కాటుకు యాంటీ వెనం ఇంజెక్షన్ ఇచ్చి ఏ మాత్రము అధైర్యపడవద్దని ధైర్యంగా ఉండాలని డాక్టర్ తెలిపారు.24గంటలు అబ్జర్వేషన్ లో ఉండాలని డాక్టర్ చూచించారు

# అనారోగ్యంతో మరణించిన వారికి పార్టీ నాయకులు తమవంతు ఆర్థిక సాయం



**కొల్లిపర అక్టోబర్ 27 (లక్ష్యం న్యూస్)**

కొల్లిపర గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకి నాయకురాలు కంచర్ల యాకోబు అనారోగ్యం కారణాల వల్ల మృతి చెందారు. విషయం తెలుసుకున్న భీమవరపులంక కోటి రెడ్డి కంచర్ల యాకోబు కుటుంబానికి తమ వంతు సాయంగా 5000 రూపాయలు ఇవ్వటం జరిగింది. వీరి తరుపున నక్క సంసోను, %జుశ వీూజ%, గోళ్ళ ప్రసాద్, కిరణ్, షేక్ రఫీ, వీ.బసవయ్య, కేసన పోతురాజు, ఎన్ ఆర్ ఐ వెంకట్ తదితరులు కలిసి సుబ్రహ్మణ్యం కుటుంబానికి ఆర్థిక సాయం అందచేసారు.

## మొంథా తుపాను నేపథ్యంలో తుపాను బాధిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - మాజీ శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి విజ్ఞప్తి



దెందులూరు అక్టోబర్ 27 (లక్ష్యం):

మొంథా తుపాను నేపథ్యంలో తుపాను బాధిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ దెందులూరు కొఠారు అబ్బాయి చౌదరి సూచించారు. అలాగే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అవసరమైన ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు, సహాయ, పునరావాస చర్యల్లో ప్రజలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

# మొంథా తుఫాన్...కొల్లిపర మండలంలో పర్యటించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా...!





**కొల్లిపర అక్టోబర్ 27 (లక్ష్యం న్యూస్)**

కొల్లిపర :మండలంలో చివలూరు వద్ద పంట పొలాలు, ఉంగరాల కట్ట కాలువను, అత్తోట కూడలి వద్ద పంట పొలాల కాలువను, వల్లభాపురం వద్ద కాలువను పరిశీలించారు. వర్షాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని కోరారు. 'మొంథా తుఫాన్' ప్రభావంతో ఏపీలో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం వెల్లడించింది. రాబోయే 24 గంటల్లో గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, అనంతపురం, కర్నూలు, నంద్యాల, వైయస్సార్ కడప, జిల్లాలో పలుచోట్ల ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రస్తుతానికి తుఫాను చెన్నైకి 480%ఎఎ% , కాకినాడకి 530%ఎఎ%, విశాఖకు 560%ఎఎ% దూరంలో కేంద్రీకృతమైనట్లు వివరించారు. అలాగే పంట కాలువలు నిర్వహణకు అవసరమగు చర్యలు




తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా కృష్ణా నది తీర ప్రాంత లంక గ్రామాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, కృష్ణా నదిలో ఈతకి, వేటకి వెళ్ళవద్దని వివరించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి వస్తే కంట్రోల్ రూమ్ సంప్రదించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, ఎంపీడీవో వి విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో సి హెచ్ భార్గవ్, తహసిల్దార్ జి సిద్ధార్థ్, స్పెషల్ ఆఫీసర్ జిల్లా మత్స్యశాఖ అధికారి కిరణ్ కుమార్, పశుసంవర్ధక శాఖ అధికారి ప్రభు కిషోర్, పంచాయతీరాజ్ ఏ ఈ అవుతూ సాంబిరెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ ప్రదీప్ కుమార్ , మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ శ్రీనివాసరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుధాకర్, మండల విద్యాశాఖ అధికారి ఝాన్సీ లత, వీఆర్వో భాస్కర్, పంచాయతీ కార్యదర్శులు అలకనంద తదితరులు పాల్గొన్నారు.

# బంగారు పథకం సాధించడంలో కీలక పాత్ర పోషించిన హరీష్ నీ సన్మానించిన ఎంఏఎం కళాశాల అధినేత శేషగిరిరావు

**నరసరావుపేట అక్టోబర్ 27 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట మండలం కేసనపల్లి గ్రామం లోని ఎంఏఎం విద్యాసంస్థల అధినేత మేదరమెట్ల శేషగిరిరావు మాట్లాడుతూ ఆసియా యూత్ గేమ్స్ (%ాూ+%) అని పిలువబడే ఆసియా యువజన క్రీడలు, ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి ఆసియా అంతటా ఉన్న అథ్లెట్లు పాల్గొనే బహుళ క్రీడా కార్యక్రమం ఈ క్రీడలను ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా నిర్వహిస్తోంది. మొదటిసారిగా సింగపూర్‌లో 2009 నిర్వహించారు బహ్రెయిన్‌లో 2025 ఆసియా యువజన క్రీడలు అక్టోబర్ 22 నుండి 31 వరకు జరిగాయి. బహ్రెయిన్‌లో జరిగిన 3వ అండర్ 18 భారత కబడ్డీ జట్టుకు ప్రాతినిధ్యం వహించి బంగారు పథకం సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఆంధ్రప్రదేశ్ యువ క్రీడాకారుడు గద్దె హరిష్ , సీనియర్ కబడ్డీ టీం కెప్టెన్ కోట్ల గోపీచంద్ ను, ఎంఏఎం ధనలక్ష్మి ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజెస్ తరుపున ఎంఏఎం కళాశాల అధినేత మేదరమెట్ల రామ శేషగిరిరావు సన్మానం చేసి అభినదించారు. అనంతరం ప్రతి ఒక్క విద్యార్థి కూడా చదువులతో పాటు ఆటల పోటీల్లో కూడా ముందుకు వెళ్లాలని పుట్టిన ఊరికి చదివిన స్కూల్ కి కాలేజీ కి దేశానికి మంచి పేరు తెచ్చే విధంగా ప్రతి విద్యార్థి కూడా కృషి చేయాలని సూచించారు.ఎంఏఎం కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య పృథ్వీరాజ్ అభినందనలు తెలియజేశారు.



# మొదలైన "మొంథా" తుఫాన్ ప్రభావం -అప్రమత్తమైన జిల్లా అధికార యంత్రాంగం..

## సూర్యలంక బీచ్ ను సందర్శించిన బాపట్ల డిఎస్పి రామాంజనేయులు




బాపట్ల రూరల్ అక్టోబర్ 27 (లక్ష్యం న్యూస్)

అధికారులు అందరూ ముందుగానే అంచనా వేసిన విధంగా బాపట్ల జిల్లాలో మంతా తుఫాన్ ప్రభావం నిదానంగా మొదలైంది. ఇప్పటికే బాపట్ల జిల్లాలో వర్షాలు కురుస్తూ ఉండటంతో జిల్లా అధికారం యంత్రాంగం మొత్తం అప్రమత్తం అయ్యింది. ఈ నేపథ్యంలోనే బాపట్ల జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల అనుసారం సోమవారం ఉదయం సూర్యలంక బీచ్ ను సందర్శించిన బాపట్ల డి.ఎస్.పి రామాంజనేయులు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ యాత్రికులను,సందర్శకులను మరియు ఈరోజు ముఖ్యంగా కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో విచ్చేసే భక్తులను ఎట్టి పరిస్థితులలో కూడా బీచ్ లోనికి అనుమతించకూడదని సూచనలు చేయడం జరిగినది. తుఫాన్ ప్రభావం కారణంగా జిల్లాలో ఎటువంటి ఆస్తి నష్టం, ప్రాణం నష్టం కూడా జరగకుండా జిల్లా యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టిందని తెలియజేయడమైనది. అధికారులందరూ సమిష్టిగా పనిచేసి తుఫాన్ నష్టాన్ని నివారించాలని పేర్కొన్నారు.

# మడకశిర నియోజకవర్గంలో శ్రీ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, బాబు జగ్గీజీవన్ రామ్ విగ్రహావిష్కరణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య .



**శ్రీ సత్య సాయి జిల్లా/ మడకశిర : 27 అక్టోబర్ 2025.**

మడకశిర నియోజకవర్గంలో సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు కావలి గ్రీష్మ ,15 మంది ఎస్సీ శాసనసభ్యులు మరియు మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజుతో కలిసి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగ్గీజీవన్ రామ్ విగ్రహావిష్కరణలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. ఈ రోజు మనమంతా ఇక్కడ ఇలా ఉన్నాము అంటే దళిత జాతి ముద్దుబిడ్డ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పెట్టిన బిక్ష. దళిత జాతికి బి ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగ్గీజీవన్ రామ్ సూర్యచంద్రులలాంటివారు,అంబేద్కర్ ఆశయాలే నా పార్టీ పునాది అంటూ ఆనాడు అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించి ప్రతి పేదవాడికి కూడు,గూడు, గుడ్డ అనే నినాదంతో ముందుకు వెళ్లారు. ఎస్సిలకు సబ్ ప్లాన్ నిధులు, విదేశీ విద్య,ఉచిత విద్యుత్తు ఇలా చంద్రబాబు నాయుడు మన దళిత జాతికి చేయని సంక్షేమ కార్యక్రమాలు లేవు. మన దళిత జాతి అంతా మేక వన్నెనా పులులను కూడా గమనించాలి నా ఎస్సీలు,నా ఎస్టీలు అంటూ ఎన్నికల ముందు మన చుట్టూ తిరిగి ఎన్నికల అనంతరం మనల్ని ఎలా వెన్నుపోటు పొడిచారో కళ్లారా చూసాము.మనకు కేటయించిన సబ్ ప్లాన్ నిధులను ఎలా దారి మళ్ళించారో మీ అందరికి తెలుసు అంబేద్కర్ విదేశీ విద్య పేరు స్థానంలో అతని నాన్న పేరు పెట్టి యావత్తు దళిత జాతిని ఎలా అవమానించారో మనం చూసాం. అటువంటి వ్యక్తులు మళ్లీ అధికారంలోకి రాకుండా చూసుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉంది. ఎన్డీయే కూటమి చంద్రబాబునాయుడు నాయకత్వంలో పనిచేస్తున్నందుకు మేమందరం చాలా గర్వపడుతున్నాము. చంద్రబాబు నాయుడు దళిత పక్షపాతి మన జాతికి మద్దతుగా ఉండేది నారా చంద్రబాబు నాయుడు మాత్రమే ఎప్పుడు నారా చంద్రబాబునాయుడు పరిపాలనే ఉండేలా మనమందరం ఆయనకు తోడుగా ఉండాలని నాకు ఈ రోజు ఇంతటి అవకాశం ఇచ్చినందుకు పేరు పేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలుతెలిపారు.

# జిల్లాలో ప్రతి పాఠశాలలో స్కౌట్ అండ్ గైడ్స్ యూనిట్లు ప్రారంభించాలి

**- విద్యార్థులు ఆదర్శవంతమైన వ్యక్తులుగా సమాజంలో నిలబడాలి**

**- జిల్లా సెక్రటరీ భాస్కర్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మ**

**దెందులూరు, అక్టోబర్ 27 (లక్ష్యం):**

పీఎం శ్రీ పాఠశాల విద్యార్థులకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పెట్రోల్ లీడర్స్ ట్రైనింగ్ క్యాంప్ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో ఆల్ ఫెయిత్ ప్రేయర్ చేసి , స్కౌట్ మరియు గైడ్ విద్యార్థులకు శిక్షణ సర్టిఫికెట్లు ఇచ్చారు. జిల్లా సెక్రటరీ భాస్కర్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి పాఠశాలలో స్కౌట్ అండ్ గైడ్స్ యూనిట్లు ప్రారంభించాలని, విద్యార్థుల్లో క్రమశిక్షణకు ఇది అత్యవసరమని, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, సమాజంలో అనేక రుగ్మతలను తొలగించడానికి దోహదం చేస్తుందని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మ మాట్లాడుతూ ప్రతి స్కౌట్ విద్యార్థి




ఆదర్శవంతమైన వ్యక్తిగా సమాజంలో నిలబడాలని దేశభక్తి, సేవ, క్షమ లక్ష్యాలుగా పనిచేయాలని ఉద్బోధించారు. కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ గణేష్ కుమార్, కో ఆప్షన్ నెంబర్ రామకృష్ణ , శిక్షణ అధికారులు ప్రసాద్, ధనలక్ష్మి, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, దుర్గారాణి, సౌజన్య పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

**నందిగామ ఎన్టీఆర్ జిల్లా**
రక్తదానం ప్రాణదానంతో సమానమని ఏసీపీ తిలక్ అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని కమ్మ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆర్డీవో ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ శాంతి భద్రతల సంరక్షణలో పోలీసులు కీలకమన్నారు. పోలీసు అమరవీరుల సేవలను నిరంతరం స్మరించుకోవాలన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కనై ఆరు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయాలని కోరారు. రక్తదానం



చేయడానికి ముందుకు వచ్చిన నందిగామ పోలీస్ స్టేషన్ సిఐ వైవిల్ నాయుడు, నందిగామ పోలీస్ సిబ్బందికి, చదువుకుంటున్న విద్యార్థులకు,ప్రతి ఒక్కరికీ ఏసీపీ కృతజ్ఞతలు తెలిపారు.

**ఈ సందర్భంగా ఆర్డీవో బాలకృష్ణ మాట్లాడుతూ**
పోలీస్ అమరవీరుల స్మారక వారోత్సవాల సందర్భంలో ఇలాంటి రక్తదాన శిబిరాలు నిర్వహించడం ద్వారా సమాజానికి సేవ చేయడమే కాకుండా అమరవీరుల త్యాగాలను స్మరించడమన్నది కూడా మన బాధ్యత” అని అన్నారు.అలాగే, పోలీస్ సిబ్బందితో పాటు ప్రజలు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, ఆర్డీవో బాలకృష్ణ , సీఐ వైవియల్ నాయుడు, మున్సిపల్ చైర్మన్ కృష్ణకుమారి, ప్రభుత్వ హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు ఏచూరి రాము, మున్సిపల్ కమిషనర్ లోవరాజు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ముంథా తుపాను సన్నద్ధతపై వ్యవసాయ అధికారుల సమావేశం

**– పంట కోతలు వద్దు, ముందస్తు జాగ్రత్తలు పాటించాలి: జిల్లా అధికారి జగ్గారావు**

మాచర్ల, అక్టోబర్ 27: (లక్ష్యం న్యూస్)
పల్నాడు జిల్లా పరిధిలో ముంథా తుపాను ప్రభావం చూపే అవకాశం ఉన్న నేపథ్యంలో, మాచర్ల నియోజకవర్గ రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావు సూచించారు. తుపాను సన్నద్ధత పై మాచర్ల మార్కెట్ యార్డులోని వ్యవసాయ సహాయ సంచాలకులు కార్యాలయంలో సోమవారం ఆయన ఐదు మండలాల వ్యవసాయ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

**ముందస్తు చర్యలు తప్పనిసరి:**
రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ పంట కోతలు చేపట్టవద్దని, తుపాను తీవ్రతను బట్టి పంట చేలల్లో కాల్వలు తీసి, నీరు బయటకు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని జగ్గారావు తెలిపారు. ఒకవేళ పత్తి పంట భారీ వర్షాలు, నీటితో బాగా తడిచినట్లయితే, తిరిగి కోలుకోవడానికి వీలుగా ఎకరానికి ఒక కిలో చొప్పున (13-0-45) పిచికారీ చేసుకోవాలని సూచించారు. అలాగే, ఆకులు ఎర్రబడకపోయినా మెగ్నీషియం సల్ఫేట్ పిచికారీ చేయడం ఉత్తమమని ఆయన స్పష్టం చేశారు.

**సిబ్బంది అందుబాటులో ఉండాలి:**
మండల వ్యవసాయ అధికారులు (ఏఓలు) అందరూ తక్షణమే తమ పరిధిలోని రైతులకు ఈ విషయాలను తెలియజేయాలని ఆదేశించారు. తుపాను ముప్పు ఉన్నందున వ్యవసాయ శాఖ సిబ్బంది అంతా అందుబాటులో ఉండాలని, ఎవరికీ సెలవులు మంజూరు చేయబడవని స్పష్టం చేశారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందకుండా, అధికారుల సూచనలు



పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, మాచర్ల వి. జగదీశ్వర రెడ్డితో పాటు ఐదు మండలాల వ్యవసాయ అధికారులు డి. పాప కుమారి, కె. లక్ష్మా రెడ్డి, వై. అమీర్ రెడ్డి, టి. బాలాజీ గంగాధర్, పి. నరసింహా రావు పాల్గొన్నారు.

# మొంథా తుపాను పట్ల అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి

- జీరో క్యాజువాలిటీ ఉండేలా వ్యూహాత్మకంగా వ్యవహరించాలి
- శిథిల భవనాలు, గోడల విషయంలో ముందస్తు చర్యలు చేపట్టాలి
- హోర్డింగులు, విరగడానికి అవకాశం ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలి
- జిల్లా అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్




**విశాఖపట్టణం, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 27 :**
మొంథా తుపాను పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చిన్నపాటి దుర్ఘటన కూడా జరగడానికి వీలులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సైక్లోన్ జిల్లా ప్రత్యేకాధికారి, స్పెషల్ సీఎస్ అజయ్ జైన్ ఆదేశించారు. జీరో క్యాజువాలిటీ ఉండేలా పటిష్ఠ చర్యలు చేపట్టాలని, శిథిల భవనాలు, గోడలను ముందుగానే గుర్తించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. విరిగి పడడానికి అవకాశం ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలన్నారు. గాలుల తీవ్రతకు హోర్డింగులు కూలిపోయే ప్రమాదం ఉందని, ముందుగానే వాటిని కూడా తొలగించాలని జీవీఎంసీ కమిషనర్ను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, తుపానుకు ముందు ప్రజలను అప్రమత్తం చేయాలని, తర్వాత యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు అందించాలని ఆదేశించారు. మొంథా తుపాను నేపథ్యంలో సోమవారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో ఆయన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తుపాను సన్నద్ధత, తక్షణ స్పందన, సహాయక చర్యలు తదితర అంశాలపై సమీక్షించారు. ప్రమాద నివారణకు, సహాయక చర్యలకు అనుగుణంగా అధికారులకు దిశానిర్దేశం చేశారు.తుపాను తీరం దాటే దిశ మారొచ్చని, మంగళవారం ఉదయం నుంచి గాలుల తీవ్రత మరింత పెరుగుతుందని, అధికారులు అన్ని రకాలుగా సంసిద్ధంగా ఉండాలని అజయ్ జైన్ పేర్కొన్నారు. మ్యాన్ హోల్స్ ను సరిచేయాలని, ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండే ప్రాంత ప్రజలను రక్షిత భవనాలకు తరలించాలని సూచించారు. అక్కడ అవసరమైన మేరకు తాగునీరు, ఆహారం, చిన్నపిల్లలకు పాలు, మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా ట్యాంకులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు తక్షణ చర్యలు చేపట్టే విధంగా ప్రాంతాల వారీగా సిబ్బందిని, యంత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని ఈపీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. ముందుగానే స్తంభాలను, తగిన యంత్రాలను ఆయా ప్రాంతాల్లో సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో ప్రజలు ఇబ్బంది పడకుండా, జనరేటర్లను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. గ్రామాల్లో, అర్బన్ ప్రాంతాల్లో సోలార్ ల్యాంపులు, మొబైల్ ఛార్జింగ్ యూనిట్లను సమకూర్చాలని పేర్కొన్నారు. రైల్వే అధికారులతో మాట్లాడి అన్ని రకాల ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు సూచించారు. నిర్మాణ దశలో ఉన్న భవనాల వద్ద కార్మికులను అప్రమత్తం చేయాలని, సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. గాలుల తీవ్రతకు చెట్లు, కొమ్మలు పడిపోయి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఎక్కడికక్కడ కటింగ్ యంత్రాలను, జేసీబీలను, లారీలను, సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని అజయ్ జైన్ సూచించారు.

**29న టిఫన్, భోజనం ప్యాకెట్లను సిద్ధం చేసుకోవాలి**
గంటకు 150 నుంచి 200 కి.మీ. వేగంతో తుపాను 28వ తేదీన తీరం దాటే అవకాశం ఉందని, ఈ ప్రభావంతో చాలా నష్టం వాటిల్ల వచ్చని, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగవచ్చని అజయ్ జైన్ పేర్కొన్నారు. కావున 29వ తేదీ ఉదయం, మధ్యాహ్నం నష్టం వాటిల్లిన ప్రాంత ప్రజలకు, తుపాను ప్రభావిత ప్రాంత పౌరులకు అల్పాహారం, భోజనం ప్యాకెట్లను అందించేందుకు యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మందులను కూడా అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. రహదారుల్లో చిక్కుకుపోయే వాహనదారులకు, ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్లలో ఉండేపోయే ప్రయాణికులకు కూడా ఆహారం అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. పడిపోయిన విద్యుత్ స్తంభాలను, దెబ్బతిన్న డ్రెయిన్లను డ్రోన్ల సహాయంతో గుర్తించి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని సచివాలయాల పరిధిలో ఆహార తయారీకి సంబంధించి ఏర్పాట్లు చేయాలని, ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని అజయ్ జైన్ అధికారులను ఆదేశించారు.

**జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉంది : జిల్లా కలెక్టర్**
సమావేశంలో భాగంగా మొంథా తుపానును ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అన్ని రకాలుగా సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. అన్ని జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉన్నామన్నారు. తీర ప్రాంత ప్రజలను, అధికారులను అప్రమత్తం చేశామని, మండల, నియోజకవర్గ స్థాయి అధికారులు ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారని చెప్పారు. జిల్లా కేంద్రంతో పాటు, ఆయా మండల కేంద్రాల్లో తుపాను కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేశామన్నారు. గోస్తనీ నదీ తీరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మందుగానే ప్రజలను అప్రమత్తం చేశామని, గంభీరం, మేఘాద్రిగెడ్డ జలాయాశాల వద్ద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని చెప్పారు. కొండవాలు ప్రాంతాల్లో సుమారు 12,755 ఇళ్లు ఉన్నాయని, వాటిల్లో 96 ప్రమాదకర పరిస్థితుల్లో ఉండగా, సంబంధిత నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించామని వివరించారు. సైక్లోన్ షెల్టర్లు 20, పునరావాస కేంద్రాలు 23 ఉన్నాయని వాటిల్లో 9,290 మందిని ఉంచడానికి వీలుగా ఏర్పాట్లు చేశామని, అక్కడ అన్ని రకాల వసతులను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పౌర సరఫరాల శాఖ పరిధిలని ఆరు సర్కిళ్లలో అవసరాలకు తగిన విధంగా బియ్యం నిల్వలను ఉంచామని, ఎఫ్.పి. దుకాణాలకు తరలించే ఏర్పాట్లు చేశామని చెప్పారు. టెలీ కమ్యూనికేషన్ సంస్థల ప్రతినిధులను, ఎల్పీజీ పంపిణీదారులను అప్రమత్తం చేశామని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో 430 బృందాలు ఉన్నాయని, జేసీబీలు, లారీలు, కటింగ్ యంత్రాలు, పోల్ బిల్డింగ్ యంత్రాలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. ఇవికాకుండా నేవీ, కోస్ట్ గార్డు అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. సముద్ర తీరంలో ఆరు మెకనైజడ్ బోట్లను, నేవీ, కోస్ట్ గార్డ్ పరిధిలో హెలిక్యాప్టర్లను సిద్ధంగా ఉంచామని కలెక్టర్ చెప్పారు.

**జీవీఎంసీ పరిధిలో ముమ్మర ఏర్పాట్లు**
జిల్లా యంత్రాంగంతో కలిసి అదనంగా 38 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. 20 క్యూ.ఆర్.టి. (క్విక్ రెస్పాన్స్ టీమ్స్) బృందాలను నియమించామని, ఒక్కో జోన్ పరిధిలో రెండేసి బృందాలు ఉంటాయని చెప్పారు. ప్రతి బృందం జేసీబీ, ట్రిప్పర్, ట్రాక్టర్, ట్రీ కట్టర్, బెయిలింగ్ మెషిన్ కలిగి ఉంటాయని వివరించారు. ఈ విధంగా 29 జేసీబీలు, 82 స్ప్రెయిర్స్, 64 ఫాగింగ్ మెషీన్లు, 26 పవర్ రంపాలు, 2 శక్తిమాన్లు, 15 జనరేటర్లు, 108 కమ్యూనికేషన్ పరికరాలను, అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచుకున్నామని జీవీఎంసీ కమిషనర్ పేర్కొన్నారు.

# ‘మొంథా’ తుపాను ముప్పు.. మాచర్లలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు




**పల్నాడు/మాచర్ల: లక్ష్యం ప్రతినిధి**
బంగాళాఖాతంలో ఏర్పడిన ‘మొంథా’ తుపాను నేపథ్యంలో పల్నాడు జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్, గురజాల ఆర్డీఓల ఆదేశాల మేరకు మాచర్ల తహశీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు.. ఈ కంట్రోల్ రూమ్ 24/7 అందుబాటులో ఉంటుందని, ప్రజలు ఫిర్యాదులు, సహాయం కోసం 8520882876 నంబరుకు సంప్రదించాలని అధికారులు కోరారు.

**ప్రభావ ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు**
తుపాను కారణంగా అత్యధికంగా ప్రభావితమయ్యే అవకాశం ఉన్న మాచర్ల మండలంలోని సున్నిత ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. చంద్రవంక వాగుకు సమీపంలో ఉన్న 1. లక్ష్మీ చెన్నకేశవ ఆలయం వద్ద చంద్రవంక వాగు – ఏజే మడక గ్రామానికి వెళ్లే మార్గం, 2. లింగాపురం గ్రామం, 3. బొంబాయి బ్రిడ్జి, 4. ఆజాద్ నగర్ ప్రాంతాల్లో 24 గంటలు పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను ముందస్తు జాగ్రత్తగా నియమించారు.

**నిత్యావసరాలు సిద్ధం.. గజ ఈతగాళ్లు రెడీ**
చంద్రవంక వాగు పొంగి పొర్లే ప్రమాదం ఉన్నందున, ఎగువ ప్రాంతాలైన అమ్మాని జమ్మల మడక, లింగాపురం, ఏకోనాం పేట తదితర గ్రామాలకు మాచర్ల ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి నిత్యావసర వస్తువులను ముందుగానే సరఫరా చేయనున్నారు. మరోవైపు, రెవిన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో నాగార్జున సాగర్ పరిధిలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి పది మంది గజ ఈతగాళ్లను గుర్తించి సిద్ధంగా ఉంచారు.

అధికారుల సెలవులు రద్దు
తుపాను అత్యవసర విధుల్లో భాగంగా.. మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ రెవిన్యూ అధికారులు (వీఆర్ఓ), గ్రామ రెవిన్యూ సహాయకులు (వీఆర్ఏ), ఇతర కార్యాలయ సిబ్బందికి సెలవులు రద్దు చేశారు. వీరందరూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు.
తుపాను కారణంగా ఏ చిన్న సమస్య వచ్చినా.. తహశీల్దారు మాచర్ల వారి ఫోన్ నెం. 9849904027 లేదా కంట్రోల్ రూమ్ ఫోన్ నెం. 8520882876కు వెంటనే తెలియజేయాలని అధికారులు ప్రజలను కోరారు.
గ్రామాల్లో హెచ్చరిక:
ఈతకు వెళ్లవద్దు గ్రామాల్లోని చెరువులు, వాగుల వద్ద ఎవరూ ఈతకు వెళ్లవద్దని, సురక్షితంగా ఉండాలని అధికారులు గట్టిగా హెచ్చరించారు.

# మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి



**- ‘మొంథా తుఫాన్’ ప్రభావం తీవ్రస్థాయిలో ఉంటుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో - అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**శిథిలావస్థలో ఉన్న భవనాలు, ఇళ్లల్లోని వ్యక్తులను, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి**
**- జిల్లా, అన్ని మండలాలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు**
**- తుఫాను తీవ్రత తగ్గేవరకూ అధికారులు, సిబ్బందికి సెలవులు రద్దు, ప్రధానకార్యస్థానంలోనే ఉండాలి**
**- తుఫాన్ తీవ్రతపై ముందస్తుగా తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు**
**- పల్నాడు జిల్లాలో తుఫాను దృష్ట్యా కంట్రోల్ రూమ్లు ఏర్పాటుచేసిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా సహాయక చర్యలకు కమాండ్ కంట్రోల్ కేంద్రాల ఫోన్ నంబర్లు తెలిపిన జిల్లా కలెక్టర్**

**నరసరావుపేట అక్టోబర్ 27 (లక్ష్యం న్యూస్)::**
ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ, పోలీస్, ఫైర్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ సిబ్బంది కూలిన చెట్లను తొలగించడానికి ట్రీ కట్టర్లు డీజిల్ నిల్వలు సిద్ధం చేసుకుని, తక్షణ స్పందనకు సిద్ధంగా ఉండాలని తెలిపారు . మానవ పశు ప్రాణనష్టం ఏదీ జరగకూడదని నిర్దేశించారు. రైతులు పొలాల్లో నీరు నిలవకుండా చూసుకుని, పంట నష్టం తగ్గించాలి అన్నారు. అత్యవసర మందులు సిద్ధం చేసుకోవాలని, వర్షాల తర్వాత పారిశుధ్యం సవాలుగా మారుతుందని, వ్యాధులు ప్రబలకుండా చూడటానికి సిబ్బందిని సంసిద్ధం చేయాలని కోరారు. 24/7 కంట్రోల్ రూమ్ పని చేయాలని ఆదేశించారు. రాబోయే మూడు రోజులు ఎటువంటి నిర్లక్ష్యానికి తావులేకుండా, సెల్ ఫోన్ ఆపరేటర్లు విద్యుత్ సరఫరా వ్యవస్థ సహా అన్ని కీలక వ్యవస్థలు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని, అధికారుల సూచనలను తప్పక పాటించాలని కోరారు.నదులు, నీటిప్రవాహాల్లోకి దిగవద్దని కోరారు. వంతెనలు, కాజ్వేలపై నీరు ప్రవహిస్తున్నప్పుడు వాటిపైనుంచి వెళ్లేందుకు ప్రయత్నించవద్దని సూచించారు. జిల్లా, డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిల్లో కంట్రోల్ రూములను ఏర్పాటు చేశామన్నారు. సచివాలయాల్లో కూడా సిబ్బందిని అందుబాటులో ఉండాలన్నారు . చెట్లు కూలినా, రహదారులు దెబ్బతిన్నా వాటిని వెంటవెంటనే పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు .లోతట్టు ప్రాంతాలలో ప్రసవ సమయానికి దగ్గరగా ఉన్న గర్భిణీలను దగ్గరలోని పిహెచ్సి లకు తరలించాలని, అదేవిధంగా లోతట్టు ప్రాంతాలలోని గర్భిణీలు, విభిన్న ప్రతిభావంతులు, చిన్న పిల్లలు, వయోవృద్ధులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వరద ఉధృతి ఎక్కువగా ఉన్న కల్వర్టులు, కాజ్ వే లు, వాగులను ప్రజలు దాటకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసి, సిబ్బందిని నియమించాలన్నారు. విద్యుత్ ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తూఫాన్ అనంతరం వరద నీరు పూర్తిగా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యం త్రాగునీరు కలుషితం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వరద తుఫాన్ ప్రమాదం ముగిసే వరకు అధికారులు, సిబ్బందికి ఎటువంటి సెలవలు మంజూరు చేయడం జరగదని, సెలవులో ఉన్నవారికి సెలవు రద్దు చేయడం జరిగిందని, వారు వెంటనే విధులకు హాజరు కావాలన్నారు.

కంట్రోల్ రూమ్స్ ఫోన్ నెంబర్స్ :
పల్నాడు జిల్లా కలెక్టరేట్:-08647-252999
డివిజన్ కమాండ్ కంట్రోల్ రూమ్ నంబర్లు
సత్తెనపల్లి:-08641-233400
నరసరావుపేట:-9949067438
గురజాల:-9177243579
మండల్ కమాండ్ కంట్రోల్ రూమ్ నంబర్లు
అమరావతి:-9505857419
అచ్చంపేట:-9959714218
బెల్లంకొండ:-9652344366
క్రోసూరు:-8500513410
ముప్పాళ్ల:-9652960201
నెకరికల్లు:-9949559933
పెదకూరపాడు:-7661048779
రాజుపాలెం:-9963084109
సత్తెనపల్లి:-9618771624
వినుకొండ:-9642976534
చిలకలూరిపేట:-6301851765
నాదెండ్ల:-9440039426
యడ్లపాడు:-8121715198
నరసరావుపేట:-9849119654
రొంపిచర్ల:-9182596258
శావల్యాపురం:-7670916783
బొల్లాపల్లి:-8639706631
ఈపూర్:-9959142946
నూజెండ్ల:-9912934995
గురజాల:-9652318484
దాచేపల్లి:-7013489112
మాచవరం:-9493443067
పిడుగురాళ్ల:-95536043440
కారంపూడి:-7093004566
దుర్గి:-9573271041
వెల్దుర్తి:-6300502015
రెంటచింతల:-998991002
మాచర్ల:-6302817715
మున్సిపల్ కమాండ్ కంట్రోల్ రూమ్ నంబర్లు
నరసరావుపేట:-08647-222001
చిలకలూరిపేట:-08647-253994
వినుకొండ:-08646-273656
పిడుగురాళ్ల:-9440934662
మాచర్ల:-9849905838
సత్తెనపల్లి :-9849908716
నగర పంచాయతీ గురజాల:-9666809692
నగర పంచాయతీ దాచేపల్లి:-7981597879

# స్థానిక న్యూటన్స్ కళాశాలలో రెనాల్ట్ నిస్సాన్ సందడి

## క్యాంపస్ ఇంటర్వ్యూలలో 36 మందికి ఉద్యోగాలు




**మచర్ల, అక్టోబరు 27: (లక్ష్యం న్యూస్)**
విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడంలో ముందున్న స్థానిక న్యూటన్స్ కళాశాల మరోసారి అద్భుతమైన ఫలితాలు సాధించింది. కళాశాల ప్రాంగణంలో చెన్నైకి చెందిన ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ రెనాల్ట్ నిస్సాన్ ఆటోమోటివ్స్ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో 36 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు.కంపెనీ ప్రతినిధులు నిర్వహించిన పరీక్షలు, సాంకేతిక మరియు వ్యక్తిగత ఇంటర్వ్యూలలో ప్రతిభ చూపిన 36 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు కళాశాల యాజమాన్యం వెల్లడించింది.

**అభినందనల వెల్లువ:**
ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ జున్న శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి , వైస్ ప్రిన్సిపల్ బి. నరసింహారావు , టిపిఓ డి. రామ్మోహన్ రెడ్డి మరియు ఇతర విభాగాధిపతులు విద్యార్థుల కృషిని, ప్రతిభను కొనియాడారు. విద్యార్థులు తమ కెరీర్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని ప్రముఖ కంపెనీల నియామకాల కోసం కృషి చేస్తామని కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి గారు ఈ సందర్భంగా తెలిపారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
మంగళవారం 28-10-2025

## పవర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# గురజాల అప్పారావుకు ఘన సన్మానం




**మాచర్ల : (లక్ష్యం న్యూస్ )**
"తెలుగు వెలుగు మహానంది" జాతీయ పురస్కారం గ్రహీత గురజాల అప్పారావును పవర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు న్యాయవాది జి జయానందరావు పూలమాలలు దృశ్యాలువాలతో ఘనంగా అభినందించారు. సందర్భంగా జయానంద రావు మాట్లాడుతూ ఎంతోకాలంగా గురజాల అప్పారావు నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలలో ఎంతోమందికి సేవలందించినట్లు తెలిపారు. అంతర్జాతీయ తెలుగు భాషా సాహితి సాంస్కృతిక ఉత్సవాలలో భాగంగా హైదరాబాదులోని త్యాగరాయ గాన సభ కళా వేదికపై మహానంది అవార్డును తీసుకోవడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవలందించి ఎన్నో ఉత్తమ అవార్డులను పొందాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం గురజాల అప్పారావు మాట్లాడుతూ పవర్ ఫౌండేషన్ నిర్వాహకులు తనకు ఘనంగా సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ పురస్కారం తనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. అనంతరం అప్పారావును ఫౌండేషన్ సభ్యులు మిత్రులు ఘనంగా అభినందించారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కమిషన్ సభ్యులు కృష్ణారెడ్డి, మంజుల కృష్ణ, తేనెపల్లి శ్రీనివాసాచారి, పోతురాజు, కన్నెగంటి కోటేశ్వరరావు, కన్నెగంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన హోం గార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా ఎస్పీ:: శ్రీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 27:** నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్‌లో హోం గార్డుగా విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో మరణించిన ఎం.సత్యనారాయణ కుటుంబానికి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ ఆర్థిక సహాయం అందజేశారు.

అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న హోం గార్డులు తమ ఒక రోజు డ్యూటీ అలవెన్స్‌ను స్వచ్ఛందంగా విరాళంగా ఇవ్వడం ద్వారా, అలాగే ఇతర ఆర్థిక సాయం కలిపి మొత్తం రూ.3,98,610/- చెక్కును జిల్లా ఎస్పీ ఈ రోజు తన కార్యాలయంలో మరణించిన హోం గార్డు భార్య వెంకటలక్ష్మి గారికి అందజేశారు. **ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,** "నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో మరణించిన హోం గార్డు ఎం.సత్యనారాయణ నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. ఆయన కుటుంబానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుంది," అని తెలిపారు. ఆయన వెంకటలక్ష్మి ఓదార్చి, ధైర్యం ఇచ్చారు.అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న హోం గార్డులు విధి నిర్వహణలో మరణించినా లేదా పదవీ విరమణ పొందినా వారికి ఆర్థిక సహాయం అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటారని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

## మేధో తుఫానుపై మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు సమీక్ష సమావేశం
### - మొంథా తుఫాన్ సన్నద్ధతపై అధికారులకు ఆదేశాలు



**చిలకలూరిపేట అక్టోబర్ 27 లక్ష్యం న్యూస్** స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం నాడు మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు మేధో తుఫానుపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మొంథా తుఫాను ప్రభావంతో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు.తుఫాన్ ప్రభావంతో ప్రజల నుంచి వచ్చే సమస్యలను స్వీకరించేందుకు, సహాయక చర్యలు చేపట్టేందుకు ఇప్పటికే కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, ముందస్తు సమాచారం అందేలా చూడాలని సూచించారు.రోడ్లపై చెట్లు కూలితే వెంటనే తొలగించేందుకు అవసరమైన యంత్రాలను అందుబాటులో ఉంచాలని కమిషనర్ ఆదేశించారు. అంతేకాకుండా, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగినా, తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని పీ. శ్రీహరిబాబు అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ డీఈఈ అబ్దుల్ రహీం, మేనేజర్ మొహిద్దిన్, శానిటరీ ఇనస్పెక్టర్లు సిహెచ్ రమణారావు, సునీత, ఏఈలు మణి, అల్తాఫ్, అన్సారీ, టౌన్ ప్లానింగ్ అధికారులు వెంకటేశ్వర్లు, బి. రాజేష్, షేక్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## "మొంథా తుఫాన్ నేపథ్యంలో సైక్లోన్ సెంటర్లలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ :: తుహిన్ సిన్హా




**అనకాపల్లి లక్ష్యం ప్రతినిధి (పరవాడ),**

**లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 27:** మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రజల భద్రత కోసం జిల్లా పోలీసులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం గ్రామంలోని సైక్లోన్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ తో పాటు పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, పరవాడ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు పాల్గొన్నారు. సైక్లోన్ సెంటర్‌లో తుఫాన్ సమయంలో ప్రజలను సురక్షితంగా తరలించడానికి, అవసరమైన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, సహాయక చర్యల సమన్వయం తదితర అంశాలపై ఎస్పీ గారు అధికారులతో సమీక్ష నిర్వహించి, తగిన సూచనలు చేశారు.తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పోలీసులు, రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజల భద్రతను నిర్ధారించాలన్నారు.

## 20 వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్మెన్ ,కమిషనర్, డి ఈ ఈ.



**చిలకలూరిపేట అక్టోబర్ 27 లక్ష్యం న్యూస్** :మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పట్టణంలోనీ 20వ వార్డు నందు పెద్ద మసీదు బజార్, సిద్ధబత్తిని వీధి కళామందిర్ సెంటర్ తవ్వా శ్రీరాములు వీధి, తాషా బజార్ నందు ప్రజలు ఎదుర్కొంటున్న ఉన్న సమస్యను పరిష్కరించవలసిందిగా మున్సిపల్ అధికారులకు సూచించిన మున్సిపల్ చైర్మన్ షేక్. రఫాని ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు ,మున్సిపల్ డిఈఈ షేక్ అబ్దుల్ రహీం ,మున్సిపల్ ఏఈ లు సచివాల సిబ్బంది 20వ వార్డు లోని టిడిపి నాయకులు సెక్రటరీలు, ప్రెసిడెంట్ లు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 35వార్డులో లోతట్టు ప్రాంత ప్రజలకు నిత్యావసరాలు పంపిణీ
## మత్యకారులందరకి 50కేజీల రేషన్ ఇవ్వడం జరిగింది

- మెంథా తుఫాను నేపథ్యంలోప్రజలు అప్రమత్తంగా ఉండాలి ప్రజలకు విజ్ఞప్తి చేశారు
- వర్షాన్ని లెక్కచేయకుండా సాయం అందించిన మాజీ ఎమ్మెల్యే "వాసుపల్లి"

**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 27:** మెంథా తుఫాను నేపథ్యంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలకు దక్షణ ప్రజలందరూ అప్రమత్తమంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే, దక్షణ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ వాసుపల్లి గణేష్ కుమార్ సూచించారు. వార్డ్ అధ్యక్షుడు అలుపున కనక రెడ్డి, వార్డ్ సీనియర్ నాయకులు సమక్షంలో 35వ వార్డు లక్ష్మీ నగర్ లోతట్టు ప్రాంత ప్రజలకు సుమారు 250 కుటుంబాలకు రూ. 500 విలువచేసే నిత్యవసర వస్తువులను మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వర్షం లెక్కచేయకుండా తడుస్తూ పేదలకు సాయం అందించారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ బలమైన ఈదురు గాలులతో ముంచుకొస్తున్న మెంథా తుఫాను తీరం దాటే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంత ప్రజలు మత్యకారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. నిత్య అవసరాలకు ఇంటి నుండి బయటకు రాకూడదనే ఉద్దేశంతో మూడు కేజీల బియ్యం, కూరగాయలు, వంట



నూనె, మాంసం అందజేస్తూ ప్రజలను అప్రమత్తం చేశామన్నారు. రాజకీయం చేసే ఉద్దేశం తముకు లేదని, తమ అధినేత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు దక్షిణంలో ప్రతి వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు ప్రజలకు సాయం అందించడంలో ముందుంటామన్నారు. తుఫాన్ లో ప్రజలకు సేవలు అందించడానికి ప్రభుత్వం పిలుపునిస్తే రాజకీయానికి అతీతంగా వైఎస్ఆర్సిపి నాయకులంతా సైనికుల్లా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని వాసుపల్లి తెలిపారు. తీర ప్రాంతాల్లో ఉన్న మత్యకారులు అందరికీ 50 కేజీల బియ్యం తో పాటు రేషన్ ఉచితంగా ప్రభుత్వం అందించాలని ఓ మత్యకారుడుగా డిమాండ్ చేస్తున్నట్లు వాసుపల్లి తెలిపారు. దక్షిణ నియోజకవర్గంలో ఎటువంటి సహాయం కావాలన్నా తనని సంప్రదిస్తే సాయం అందించడానికి సిద్ధంగా ఉంటామని తెలిపారు.కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, జిల్లా సెక్రటరీ అభిరెడ్డి అడివిషు,మాజీ కార్పొరేట్ పచ్చిరపల్లి రాము,సౌత్ క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ సువార్త రాజు, సౌత్ అనుబంధ సంఘాలు ప్రెసిడెంట్లు మల్ల విజయ్, జీరు సుధా, గంగాధర్, రావణమ్మ, వినోద్,జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భారత్, వార్డ్ అధ్యక్షులు పీతల వాసు, రాజా రెడ్డి, ముత్తబాతులు రమేష్, ఏరిమామ్మ గుడి చైర్మన్ లండ రమణ,లింగం శ్రీను,గంగళ రామరాజు, వైస్సార్సీపీ జిల్లా మరియు స్టేట్, సౌత్ అనుబంధ సంఘాల నాయకులు బేవార మహేష్,దుద్దా అప్పారావు,అరుగుల రాజు, చోడిపిల్లి శివ,సాగర్,గాలి పార్వతి, చేపల నూకరాజు బుడ్డి,పిల్లి సత్తిబాబు, జ్యోతి, కొనతాల కృష్ణవేణి,లక్ష్మణ్,సత్య,వెంకటి,చేపల ప్రసాద్,సత్తిరాజు, జిల్లా నాయకులు స్టేట్ నాయకులు వార్డ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మొంథా తీవ్రత దృష్ట్యా, ప్రజాజీవనానికి ఇబ్బందులు లేకుండా చూడండి : మాజీమంత్రి ప్రత్తిపాటి.

**-వ్యవసాయ, రెవెన్యూ, విద్యుత్, మున్సిపల్ విభాగాలు సమన్వయంతో పనిచేసి, నష్టనివారణ చర్యలు చేపట్టాలి.**
**-తుఫాను ధాటికి దెబ్బతిన్న పంటల నష్టపరిహారం సమగ్రంగా పూర్తిచేసి, రైతులకు వెంటనే సాయం అందేలా చూడాలి.**
**-అధికారులకు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి దిశానిర్దేశం**

**చిలకలూరిపేట అక్టోబర్ 27 లక్ష్యం న్యూస్**
'మొంథా' వాయుగుండం తీవ్రత దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎదురయ్యే సమస్యల్ని ముందే గ్రహించి పరిష్కరించాలని, వ్యవసాయ, రెవెన్యూ, విద్యుత్ విభాగాల సమన్వయంతో పనిచేసి, ప్రజాజీవనానికి ఇబ్బంది లేకుండా చూడాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అధికారులకు సూచించారు. వాయుగుండం ప్రభావం దృష్ట్యా, అధికారులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలిరాష్ట్రంపై వాయుగుండం ప్రభావం అధికంగా ఉండే అవకాశాలున్నందున కూటమిప్రభుత్వం ఇప్పటికే సమగ్ర చర్యలు చేపట్టిందని, తుపాను ఎఫెక్ట్ అధికంగా ఉండే జిల్లాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేకాధికారులను నియమించి, ఆర్టీజీఎస్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో నియోజవకర్గంతో పాటు పల్నాడు జిల్లాపై తుపాను ప్రభావాన్ని అంచనా వేస్తూ, అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించి, భోజన.. వసతి ఏర్పాట్లు చేయాలని, ముందు జాగ్రత్తగా ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా మూసివేయాలని ఆయన సూచించారు. నియోజకవర్గంలోని వాగులు పొంగి రాకపోకలకు అంతరాయం ఏర్పడి ప్రమాదాలకు అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు ప్రయాణాలకు దూరంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. తుపాను ధాటికి నేలకొరిగే ఉద్యాన, వాణిజ్య పంటల నష్టపరిహార అంచనాలపై వ్యవసాయ సిబ్బంది వేగంగా స్పందించాలని ప్రత్తిపాటి ఆదేశించారు. రైతులకు సకాలంలో ప్రభుత్వ పరిహారం అందిస్తే, వారికి మేలు కలుగుతుందన్నారు.విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, గాలికి నేలకొరికే



అవకాశమున్న స్తంభాలను వెంటనే తొలగించి, కొత్తవి ఏర్పాటు చేయాలని, విద్యుత్ తీగలకు సమీపంగా ఉండే చెట్లను, కొమ్మలను తొలగించాలని ఆయన సూచించారు. పట్టణ శివారు ప్రాంతాల్లో నీరు నిలవకుండా, వర్షపు నీరు ఎప్పటికప్పుడు వెళ్లిపోయేలా మున్సిపల్ సిబ్బంది డ్రైనేజ్ లను శుభ్రం చేయాలన్నారు. ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలని, తుఫాను తీవ్రత తగ్గి, వాతావరణం చక్కబడే వరకు ఇళ్లలోనే ఉండాలని ప్రత్తిపాటి సూచించారు.

# జాగ్రత్తగా ఉండండి.. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దు...



**మొంథా నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేసిన స్పెషల్ సీఎస్ అజయ్ జైన్**
**అనవసర ప్రయాణాలు చేయొద్దని, సముద్ర తీరానికి వెళ్లొద్దని కలెక్టర్ విజ్ఞప్తి**

**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 27 :** మొంథా తుపాను తీవ్రత ఎక్కువని, ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని రాష్ట్ర స్పెషల్ సీఎస్ అజయ్ జైన్ సూచించారు. శిథిల భవనాల్లో, నిర్మాణ దశల్లో ఉన్న భవనాల్లో ఉండరాదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సైక్లోన్ సెంటర్లకు గానీ, పునరావాస కేంద్రాలకు గానీ వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. మొంథా తుపాను నేపథ్యంలో సోమవారం సాయంత్రం విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తో కలిసి అజయ్ జైన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు యంత్రాంగం చేసిన ఏర్పాట్లను, సన్నద్ధత గురించి వివరించారు. మొంథా సోమవారం సాయంత్రం నాటికి విశాఖపట్టణానికి 560 కి.మీ. ఆగ్నేయ దిశలో ఉందని, గంటకు 19 కి.మీ. వేగంతో తీరానికి వస్తోందని పేర్కొన్నారు. 28వ తేదీ అర్థరాత్రి గానీ, 29వ తేదీ తెల్లవారు ఝూమున గానీ తుపాను తీరం దాటుతుందని చెప్పారు. ప్రస్తుతానికి కాకినాడ పశ్చిమ దిశలో తీరం దాటే అవకాశం ఉందని, అయితే దిశ మారొచ్చని అజయ్ జైన్ స్పష్టం చేశారు. కోస్తా తీరంలో 17 నుంచి 19 జిల్లాలు ప్రభావితం కానున్నాయని, వాటిలో 9 జిల్లాలో తీవ్రంగా ప్రభావితం అవుతాయని, వాటిలో 87 మండలాలు, 705 గ్రామాలు ఉన్నాయని పేర్కొన్నారు. 16 అర్బన్ ప్రాంతాలు కూడా ప్రభావం అవుతున్నాయని వివరించారు.శ్రీకాకుళం నుంచి ఉమ్మడి ఉభయ గోదావరి వరకు తొమ్మిది జిల్లాల పరిధిలో 1,058 పునరావాస కేంద్రాలను గుర్తించామని, వాటిల్లోకి 32,467 మందిని తరలించేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు. అక్కడ తాగునీరు, టాయిలెట్లు, మందులు, చిన్నపిల్లలకు పాలు, ఆహారం వంటి వసతులు సమకూరుస్తున్నామని వెల్లడించారు. సహాయక చర్యల నిమిత్తం ఆరు ఎన్డీఆర్ఎఫ్, ఐదు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో 13 వేల స్తంభాలు అందుబాటులో ఉంచామన్నారు. అందరూ కలిసి సుమారు 6వేల మంది వరకు సిబ్బంది అందుబాటులో ఉన్నారని వివరించారు. ఈ క్రమంలో కోస్తా తీరంలోని అన్ని జిల్లాల అధికారులను అప్రమత్తం చేశామని, హోర్డింగులు తొలగించాలని, మ్యాన్ హోల్స్ ను సరిచేయాలని చెప్పామని గుర్తు చేశారు. జలాశయాల వద్ద పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా చర్యలు చేపట్టామన్నారు. 27వ తేదీ ఉదయం నుంచి సాయంత్రం వరకు 4.7 సెం.మీ. వర్ష పాతం నమోదైందని పేర్కొన్నారు. రాబోయే 38 నుంచి 46 గంటలు చాలా కీలకమని, ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కొండవాలు ప్రాంతాల ప్రజలు పునరావాస కేంద్రాలకు రావాలి : జిల్లా కలెక్టర్ఈ రెండు రోజులూ అనవసర ప్రయాణాలు చేయరాదని, తీర ప్రాంతాలను సందర్శించవద్దని విశాఖ ప్రజలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. మొంథా తుపాను తీవ్ర ప్రభావం చూపనున్న కారణంగా ప్రజలంతా ఇళ్లలోనే ఉండాలని సూచించారు. కొండవాలు ప్రాంతాల ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని కోరారు. అత్యవసరమైతే కంట్రోల్ రూమ్ నెం.0891-2590100, 0891-2590102లను సంప్రదించాలని సూచించారు. అలాగే జీవీఎంసీ పరిధిలోని వాట్సాప్ నెం.96669 09192ను కూడా అనుసరించి సహాయం పొందవచ్చని చెప్పారు. 11 మండలాల పరిధిలో 15 తీర ప్రాంత గ్రామాలు తీవ్రంగా ప్రభావితం కానున్నాయని, ఈ క్రమంలో వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేశామని వివరించారు. ఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో 500 స్తంభాలు అందుబాటులో ఉన్నాయని, 430 మంది సిబ్బంది కూడా అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు. గోస్తనీ, మేఘాద్రి గెడ్డ, గంభీరం రిజర్వాయర్ల వద్ద ప్రజలను అప్రమత్తం చేశామన్నారు. తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. అన్ని సచివాలయాల సిబ్బంది పర్యవేక్షణలో పునరావాస కేంద్రాలను అందుబాటులోకి తెచ్చామని, మందులు, ఇతర వసతులు సమకూర్చామని చెప్పారు. ఇండియన్ నేవీ సహాయం కోరామని, హెలికాప్టర్లను అందుబాటులో ఉంచాలని చెప్పామన్నారు. అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలకు సంబంధించి 90 మంది సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొనేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు.

# యువత ఆధ్యాత్మిక భావజాలాన్ని కలిగివుండడం శుభపరిణామం
## -ఆలయ అర్చకులు సుబ్బారావు



:భక్తులు స్వామి వారికి సమర్పించిన వస్తువులను శుభ్రం చేస్తున్న
**టీచర్ మస్తాన్ ఐటీఐ కాలేజీ విద్యార్థులు,హెల్ప్ ఫౌండేషన్ సభ్యులు..**

సత్తెనపల్లి,అక్టోబర్ 27(లక్ష్యం న్యూస్): సత్తెనపల్లి పట్టణంలోని అచ్చంపేట రోడ్డు నందుగల శ్రీ దుర్గా అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానమునందు కార్తీక సోమవారం సందర్భంగా శివపార్వతుల అనుగ్రహం కోసం మహిళలు, భక్తులు, స్వాములు దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో స్వామికి అర్పించిన పూజా సామాగ్రిలోని పండ్లు, తమలపాకులు, పువ్వులు, ప్రమిదలు మరియు దానం చేసిన వస్తువులను, మొదలగు వాటిని శుభ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సుబ్బారావు మాట్లాడుతూ... తమంతట తాము ముందుకు వచ్చిన టీచర్ మస్తాన్ ఐటీఐ కాలేజీ విద్యార్థులను హెల్ప్ ఫౌండేషన్ సభ్యులను అభినందిస్తూ..



దేవాలయ ప్రాంగణాన్ని శుభ్రపరచడం, శుద్ధి చేయడం ఎంతో సంతోషకరమనీ, ఆధ్యాత్మిక భావజాలాన్ని యువత కలిగి ఉండటం శుభపరిణామనీ, దానివలన ఆలోచన, జ్ఞానము పెరగడమే కాకుండా దైవచింతన పెరుగుతుందనీ, ప్రతీ యువత సన్మార్గంలో నడుస్తూ.. దైవ సన్నిధిలో ఎక్కువగా గడపటానికి ప్రయత్నించాలనీ, ఈ కార్తీకమాస సమయంలో శివాలయములో అడుగుపెడితేనే ఎంతో పుణ్యం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ మస్తాన్ ఐటీఐ కాలేజీ ప్రిన్సిపల్ రమేష్, హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు, సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు...

